వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 9, మార్చి 2025 16 పేజీలు



## కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు



16లో.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు



# సబ్సిడీపై సోలార్ యూనిట్లు

- పీఎం సూర్య ఘర్ పథకం అమలు
- సోలార్ విద్యుత్తు పానళ్ళ ఏర్పాటుకు ముందుకు వస్తున్న జనం
- తగ్గనున్న విద్యుత్ బిల్లులు
- సోలార్ వినియోగంతో పర్యావరణానికి మేలు
- జాతీయ బ్యాంకుల నుండి రుణం పొందవచ్చు

**ములుగు జిల్లా, ప్రభాత వార్త :** రోజురోజుకు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా విద్యుత్తు వాడకం కూడా పెరుగుతుంది. దీంతో బిల్లులు కూడా ఎక్కువ మొత్తంలో వస్తున్నాయి. వేసవి కాలము ప్రవేశించిందంటే విద్యుత్ వినియోగము రెండు మూడు ఇంత లు పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్తు బిల్లులు కూడా పెద్ద మొత్తంలో వస్తున్నాయి. వేసవిలో కూలర్లు, ఏసీలు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో విద్యుత్ బిల్లులు కూడా మండుతున్నాయి. సూర్య రష్మితో విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేందుకు సోలార్ విద్యుత్తు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత కొంతకాలంగా ఎక్కువ సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సోలార్ విద్యుత్తు వినియోగించే వారి సంఖ్య పెరుగుతుంది.ఈ క్రమంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము అమలు చేస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తున్నారు. జాతీయ బ్యాంకుల కూడా రుణాలను ఇస్తుండడంతో విరివిగా సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోలార్ ప్యానల్స్ తీసుకున్న వారి సంఖ్య పెరిగింది. ఒకటి నుంచి ఆరు కిలోవాట్ల సామర్థం వరకు ప్యానళ్లు పొందవచ్చు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే 97!! వరకు గృహాల యజమానులు ఇళ్లపై సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకున్నారు.



2లో..

# సామాజిక వర్గ మధ్య వర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు




2లో..

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్

**హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త:**
సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, వివి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు.

# కుటుంబాన్ని చిదిమేసిన కారు ప్రమాదం..

- కాలువలో మృతదేహాలు వెలికితీత
- సాయివర్ధన్ అక్కడికక్కడే మృతి, ప్రవీణ్, కుమార్తె చైత్రసాయి గల్లంతు





2 లో..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:**
జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు.

# సబ్సిడీపై సోలార్ యూనిట్లు

మొదటిపేజీ తరువాయి

సూర్యఘర్ యోజన పథకం కింద వీటిని ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్తు వినియోగించుకుంటున్నారు. దరఖాస్తులు చేసుకోగానే విద్యుత్ శాఖ అధికారులు గృహాలకు వచ్చి పరిశీలించి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు అనుమతిస్తున్నారు. మరి కొంతమంది సోలార్ ప్యానెల్స్ కొనుగోలు చేసుకునేపనిలో ఉన్నారు. ఒక్కో కుటుంబం ఒకటి నుంచి మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. కిలో వాట్ సామర్థ్యం గల సౌర విద్యుత్తు ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి 80,000 వేల రూపాయలు ఖర్చు కాగా కేంద్ర ప్రభుత్వము 30 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునేందుకు 1,60,000 ఖర్చుకాగా కేంద్ర ప్రభుత్వము 60 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. మూడు కిలోవాట్ల సామర్థ్యం తో కూడిన సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు రెండు లక్షల పదివేలు రూపాయలు ఖర్చు వస్తుండగా కేంద్ర ప్రభుత్వము 78 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వనుంది. మూడు కిలోమీటర్ల సామర్థ్యం కలిగిన ప్యానల్ తో నెలకు 400 నుంచి 500 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి కానుంది. ఐదు కిలోమీటర్ల ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే మూడు లక్షల ఇరవై వేల రూపాయలు ఖర్చు వస్తుంది. ఇందులో 78,000 రూపాయలు రాయితీ లభిస్తుంది. నెలకు 600 యూనిట్లు వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగదారులు వాడుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తు ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసుకుని యూనిట్కు మూడు రూపాయల 25 పైసల చొప్పున ఆరు నెలలకు ఒకసారి నగదు చెల్లిస్తుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులు జాతీయ బ్యాంకుల నుంచి రుణం కూడా తీసుకోవచ్చు. ప్యానెల్స్ ఏర్పాటు చేసే కంపెనీ వారు జాతీయ బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆయా బ్యాంకుల నుంచి రుణము మంజూరు చేయిస్తారు. తీసుకున్న రుణం బ్యాంకుకు వాయిదాల రూపంలో అనుకున్న సమయంలో చెల్లించాలి. వాయిదాల తేదీల ప్రకారము రుణాన్ని చెల్లించాల్సి ఉంటుంది. సౌర విద్యుత్తు ప్యానెల్స్ పొందేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సమయంలో వ్యక్తిగత వివరాలు సెల్ నంబర్స్ ఓటిపి ఇంటి విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ తదితర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తారు. ఆ తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది గృహాలకు వెళ్లి పరిశీలించి సౌర విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటుకు సాంకేతికపరమైన అనుమతులు ఇస్తారు. వినియోగదారులకు ఇష్టమైన కంపెనీని ఎంపిక చేసుకుంటే సదర్ కంపెనీ సిబ్బంది వచ్చి ప్యానెల్స్ ఏర్పాటు చేస్తారు. అనంతరం లబ్ధిదారుల ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ చేస్తారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 540 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. 517 మంది సౌర విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటు చేసుకున్నారు. మరో మూడు శాతం మంది ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకుగాను సోలార్ విద్యుత్తును వినియోగించుకునేందుకు సోలార్ యూనిట్లు సబ్సిడీపై తీసుకుంటున్నారు. తీసుకున్న వారికి మంచి ప్రయోజనం కలుగుతుండడంతో వారిని చూసి మిగిలిన వారు కూడా సబ్సిడీపై సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకునే పనిలో ఉన్నారు. సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లులు తగ్గటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని విలువైన భూగర్భ ఖనిజాలను పరిరక్షి ంచుకోవచ్చుని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. అధికారులు కూడా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తుండడంతో వినియోగదారులు ముందుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా వేసవిలో సోలార్ విద్యుత్ వినియోగము వినియోగదారులకు ఎంతో లబ్ధి చేకూరుస్తుంది. ఈ క్రమంలోనే సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు.

## సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు



మొదటిపేజీ తరువాయి

జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగాదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు.

శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గారు హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం.

సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని చిదిమేసిన కారు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి

సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె చైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహాన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంతైన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోదిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.





## సీపీఐ సీనియర్ నాయకుడి మృతి

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకుడు కూతురు భద్రారెడ్డి(74) శనివారం మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భద్రారెడ్డి ఆరోగ్యం విషమించి మృతిచెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. కాగా గ్రామ శివారు కట్టయ్యపల్లికి చెందిన భద్రారెడ్డి సిపిఐలో దశాబ్దాల కాలంగా కొనసాగారు. గతంలో మండల కార్యదర్శిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కాగా విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, జిల్లా సమితి సభ్యులు మిరియపురం గోవర్ధన్, నాయకులు నర్సింహ, సారయ్య, ముదురు కట్టయ్య, జన్ను సమ్మయ్య, వయో వృద్ధుల సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణలు మృతదేహంపై పులమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రారెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికి అతను పార్టీని వీడలేదన్నారు. బడుగు బలహీన పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆయన యొక్క ఆశయ సాధనకు పాటుపడాలన్నారు.



## రిటైర్డ్ మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం



మరిపెడ, మార్చి8, ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సీతారాం ఆధ్వర్యంలో ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రిటైర్డ్ మహిళ ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేశారు. శాలువాలతో సన్మానించి బొకేలతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో సాంఘికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో కీచక దుండగుల దుర్మార్గుల చేతిలో కొంతమంది అమాయక మహిళలు అత్యాచారాలు, హత్యలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని క్షమించకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. అర్ధరాత్రి ఒంటరి మహిళ బయట నుండి ఇంటికి సురక్షితంగా చేరినప్పుడే పూర్తిస్థాయిలో మహిళలకు స్వతంత్ర్యం వచ్చినట్లన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గాదె అశోక్రెడ్డి, రామ్మూర్తి, వెన్నె పాపయ్య, మల్లయ్య, వాల్యానాయక్, ఉప్పలయ్య, ఉప్పలమ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కురవి, మార్చి8, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సఫాయి కార్మికురాలు ఇరుగు సుగుణ, ఆశా వర్కర్ మేక్లెచెరువు మరియాలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. మహిళా సాధికారత కోసం అన్ని పార్టీలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, బుడమ వెంకన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, నర్సింహ గుర్వయ్య, బొల్లు వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సర్వతో ముఖాభివృద్ధితో ముందుకు సాగాలి

**మల్లారం మహిళా గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ .. బొల్లంపల్లి శ్రీజ**

*మల్హార్ రావు, మార్చి 8, ప్రభాతవార్త*

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అధికారి బి. శ్రీజ అధ్యక్షతన మహిళ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికపరంగా మరియు విద్యాపరంగా ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగాలని ఆమె అన్నారు. అదేవిధంగా తోటి మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తోటి మహిళా ఉద్యోగులకు వారి వారి వృత్తిపట్ల నైపుణ్యాలు మెరుగుపరచుకుంటూ గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకువచ్చే విధంగా అంకితభావంతో పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు



యాదవ్ ఆధ్వర్యంలో జిపి స్పెషల్ ఆఫీసర్ బి.శ్రీజ కు ఉద్యోగం వచ్చిన తర్వాత మొదటి మహిళా దినోత్సవ సందర్భంగా, తోటి మహిళ సీనియర్ అంగన్వాడి టీచర్ రుద్రమదేవి, ఏఎన్ఎం లక్ష్మి గార్లతో సన్మానం చేయడం జరిగింది, అదేవిధంగా ఉత్తమ సేవలందించిన దబ్బగట్టు అంగన్వాడి టీచర్ బి.విజయ కు స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగా సన్మానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారోబార్ రి శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, ఆశ కార్యకర్తలు శారద, వసంత,, అదేవిధంగా గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు మేకల రాజయ్య, లింగన్నపేట శ్రీధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డి జి పాఠశాలలో మహిళా దినోత్సవం

*భూపాలపల్లి టౌన్, మార్చి 08, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ దిడ్డి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళా మూర్తులు ఉద్దేశిస్తూ నాటి సమాజంలో మహిళలు అని రంగాల్లో వెనుకబాటు తనానికి గురయ్యారని కానీ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్తున్నారని ఇది శుభ పరిణామం అని కొనియాడారు. మాతృమూర్తి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మహిళలందరికీ ఆటల పోటీలు క్విజ్ కాంపిటీషన్ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా పాల్గొన్న మహిళలందరూ ఆనందోత్సవాలతో నృత్యాలు చేశారు కేక్ కట్ చేసి మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ మనులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్వదీప్తి లో ఘనంగా మహిళా దినోత్సవం

*మల్హార్ రావు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఉన్నత విద్యను అభ్యసించాలని, సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు తీవ్రమైన బాధాకర విషయాలని ఇలాంటి సంఘటనలు మునుముందు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో మహిళా దినోత్సవ వేడుకలు

*మల్హార్ రావు మార్చి08, ప్రభాతవార్త*

మండలంలోని కొయ్యూరు సెంటర్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ కోడూరు మమత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పురుషులతో సమానంగా మహిళలు ఉన్ననాడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆమె అన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ఐటీ , పారిశ్రామిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా క్యాంటీన్లు ఏర్పాటు అంతేకాకుండా మహిళల ఆధ్వర్యంలో ఆర్టీసీ అద్దె బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళలు స్వశక్తితో ముందుకు సాగుతూ ఆర్థిక గా ఎదుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## ప్రతి గొప్ప విజయం వెనుక శ్రీ పాత్ర ఉంటుంది

**ప్రత్యేక అధికారి వీరభద్రయ్య**

**ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

*మహదేవపూర్ , మార్చి 8, ప్రభాతవార్త*




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించి మహిళలను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎం. వీరభద్రయ్య మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని, అడ్డంకులను దాటుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అలాగే ప్రతి గొప్ప విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందని కొనియాడారు. స్పెషల్ ఆఫీసర్ ఎం.వీరభద్రయ్య మరియు మాజీ ఎంపీపీ బి.రాణిబాయి, మాజీ జెడ్పిటిసి జి. అరుణ, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్. కల్పన, అంగన్వాడీ టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్‌లకై పోలీసుల స్పెషల్ డ్రైవ్

*బయ్యారం,మార్చి8,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రంలో బయ్యారం-గార్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆదేశాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ కాజామోహినుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్ చలాన్‌లకై ఇల్లందు-మహబూబాబాద్ రహదారిపై పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వాహన పత్రాలను పరిశీలించి నెంబర్ల ప్లేట్‌లేని వాహనాలు, హెల్మెంట్ లేనివారికి, త్రిబుల్‌రైడింగ్ చేస్తున్న వారికి 25మందికి జరిమానా విదించినట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్ చలాన్‌లు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ విజయ్‌కుమార్, శ్రీను, దినేష్‌లు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు**

*మల్హార్ రావు, మార్చి 8, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు కు మండల మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లీళిళి గ్రాంట్ కింద కొయ్యూరు నుండి కుంభంపల్లి బిటి రెన్యువల్ కు 141 లక్షలు,చిన్న తుండ్ల నుండి పెద్దతుండ్ల బీటీ రెన్యువల్ కు 102 లక్షలు, నాచారం నుండి తాడువాయి వరకు రెన్యువల్ కు 65 లక్షలు మరియు సి ఆర్ ఆర్ గ్రాంట్ ఎస్సీ కాంపౌండ్ వివిధ గ్రామాల్లో 72 లక్షల రూపాయలు సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పల్లెల అభివృద్ధి అని మరొక మారు నిరూపించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం

**-మండల పంచాయతీ అధికారి వీరస్వామి**

**-కాటారం జీపిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

*కాటారం, మార్చి 8, ప్రభాతవార్త*

మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాయలంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమిస్తేనే సాధ్యమని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుంది, వారు ఏదైనా సాధించగలుగుతారని అన్నారు. మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమం అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్స్, ఐకెపి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# సిపిఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా సాధికారత సాధిద్దాం**

*భూపాలపల్లి రూరల్, మార్చి 08, ప్రభాతవార్త:*

శ్రామిక మహిళల పనిగంటల తగ్గింపు కోసం సమాన పనికి సమాన వేతన ల కోసం జీవన పరిస్థితులను మేరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ, నిర్వహించిన మహిళా పోరాటల సాధించిన ఘనతకు నిర్వహించిన మహిళా దినోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించబడుతున్నాయని లింగ సమానత్వం మహిళలపై దాడులు పెరుగుతున్నాయని సిపిఐ 25 వ వార్డ్ సమితి ఆధ్వర్యంలో క్యాతరాజు సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ దివ్య, ప్రిన్సిపల్ ఝాన్సీ, అడ్వకేట్ ప్రియాంక, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భేటీ పడవో బేటీ బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితం అయ్యాయని మహిళలపై దాడులు అత్యాచారాలు పెరుగుతున్న




నిందితులను బహిరంగంగా సమర్ధించడం జరుగుతుందని మణిపూర్ లాంటి దారుణ సంఘటనలలో న్యాయం కొరకు సంవత్సరాల తరబడి పోరాడవలసిన పరిస్థితి వచ్చిందని వారు విమర్శించారు సనాతన ధర్మం పేరుతో మహిళలను రెండవ స్థాయి పౌరులుగా చూస్తున్నారని రాజకీయ స్వార్థం కోసం మహిళలపై అసభ్య వ్యా ఖ్యలు చేస్తున్నారని మహిళల వ్యాపార వస్తువుగా చూస్తున్నారని మద్యం మత్తులో మహిళలపై హింస పెరిగిపోతుందని వీటిని అరికట్టడంలో పాలకులు తీవ్రంగా విఫలమయ్యారని ఆరోపించారు మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం వల్ల మద్యం మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని గంజాయి వంటి మాదకద్రవ్యాలు మత్తులో యువత పక్కదోన పడుతున్నారని పబ్బుల సంస్కృతితో నాగరిక పేరుతో విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని పోరాడు సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పోషకాహారం లోపంతో చాలామంది మహిళలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య బాధ్యత ప్రభుత్వాలు దే నని డిమాండ్ చేశారు.. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక 25 వార్డులో పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. దానిలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అంతేకాకుండా 25వ వార్డు మహిళలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాళ్లు చంద్రకళ, సునీత,సిపిఐ నాయకులు శ్రీకాంత్, జోసెఫ్, యాకూబ్ పాషా, పల్లెల రజిత, సంధ్య, చందన, స్వప్న పొన్నగంటి లావణ్య, గోల్ లావణ్య, తోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## అన్ని రంగాల్లో మహిళా శక్తిని చాటాలి

**కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**ఆదర్శలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

*కాటారం, మార్చి 8, ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రత్యేకతను చాటాలని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి డిఎస్పీ దంపతులు ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందిన మహిళలను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకొని రాణిస్తే మహిళా అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. అనంతరం మహిళలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అందరితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మహిళా శక్తిని చాటేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ అధినేత జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా నర్సయ్య

*భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షులుగా పినిగాని నర్సయ్య ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన నర్సయ్య పలు గ్రామాల్లో పద్మశాలి కులస్తుల ఐక్యత కోసం విశేషంగా కృషి చేస్తున్నందున మండల శాఖ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆడిచర్ల శ్రీధర్, కొలిపాక ప్రసాద్, ఆడెపు సంపత్, బొద్దుల శంకర్, సంఘం శ్రావణ్, కృతం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

*కోల్ బెల్ట్, మార్చి 08, ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి కోర్టు సివిల్ న్యాయమూర్తి అఖిల హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి ఏసీఎమ్ఓ డాక్టర్ పద్మజ, సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి సేవా కార్యదర్శి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ వెంకట్రామిరెడ్డి, గుర్తింపు ప్రాతినిధ్య సంఘం నాయకులు శ్రీనివాస్, శేషారత్నం పర్సనల్ మేనేజర్ మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త :*



మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని జడల్ పేట గ్రామ శివారు భీష్మ నగర్ అంగన్వాడి టీచర్ బండారి సుజాతను ఉమ్మడి వరంగల్ జిల్లా మెప రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సన్మానించారు. గిద్ద ముత్తారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య లు అంగన్ వాడి టీచర్ ఫర్జానా జ్యోతి, సి ఏ అపర్ణ, ఆశా వర్కర్లు వనిత, రాజమ ణి, లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద, గిద్దె ముత్తారం గ్రామస్తులు రవి, రమేష్, సమ్మయ్య, ప్రభాకర్, రామస్వామి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో మహిళా గ్రామసభ

**-మహిళలకు శాలువాలతో ఘన సన్మానం**

*కాటారం, మార్చి 8, ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీలో మహిళా గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా సాధికారతను గ్రామసభలో వివరించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, ఐకేపి సిబ్బంది విఓఏ, గ్రామస్థుల నుండి ఇద్దరినీ శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు.



## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ముఖ్యమంత్రికి పోస్టు కార్డులతో విన్నపం**

*భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేందుకు జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులను రాష్ట్ర సాదకులుగా గుర్తించి గౌరవించాలని అందుకు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మానిఫేస్టోలో పొందుపర్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అలాగే ఉద్యమకారులను సైతం గుర్తించి ఉద్యమ కారుల బంధుగా మారి ఆదుకోవాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, బడితెల వెంకటస్వామి, రాష్ట్ర మహిళ నాయకురాలు దుబాసి పార్వతి, చింతల లత, బొమ్మెర రాజేశ్వరి, రాతిపెల్లి శారద, పోలవేణి రాజేశ్వరి, మల్లికాంబ, జునగరి పద్మ, సరిగంటి రజీత, లావణ్య, కుడిమేత సరస్వతి, జంబోజు పద్మ, టేకులపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# డంపులు అనేకం....
# నియంత్రణే శూన్యం !

**ఇసుక ఉచితమన్నప్పుడే డంప్ లు యథేచ్ఛగా ఇసుకాసురుల దందా!**

(ప్రభాతవార్త పరకాల)

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని ప్రకటించింది. అయితే పరకాల ప్రాంతంలోని ఇసుకాసురులు ముందే చలివాగులోని పలు ప్రాంతాల నుంచి వాగులోంచి ముందస్తుగా ఇసుకను ముందుగానే డంప్ చేసి పెట్టుకున్నారు. చలివాగు పరివాహక ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఇసుక డంప్ లను కొనసాగిస్తున్నారు. ఈ తతంగమంతా అనుమతులు లేకుండా కొనసాగుతున్న అడ్డుకునేవారేలేరు. దాంతో ఇసుకాసురులు దర్జాగా దందా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి ఇసుకాసురులు దందాను నిర్వహించడం గమనార్హం. వాగుకు ఒకవైపు హన్మకొండ, మరోవైపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఈ క్రమంలో పరకాల ప్రాంతంలోని ఇసుకాసురులు, భూపాలపల్లి జిల్లా పరిధిలోని కొందరు రైతులపేర ఇసుకను తరలించుకొని డంప్ లను నిర్వహిస్తున్న, అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకునే అధికారులే లేరని ఆరోపిస్తున్నారు. ఒకవైపు ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి పరిధిలోని చలివాగులో కొన్ని సంవత్సరాలుగా పంటలకు నీరందించడానికి రింగులు వేసుకుని బోర్లు ఏర్పాటు చేసుకుంటుండేవారు. ఒకసారి ఆ రింగు బోర్లలో ఇసుక తోడాలని ఇసుకను తొలగించడం ప్రారంభించారు. రింగు బోర్లపై ఇసుక పేరుకుని ఉండగా రింగుల వరకు ఇసుక తొలగించారు. రింగులలో ఇసుకను తోడడానికి పూనుకోగా దారి లేకపోవడంతో తోడి మీద వేసిన జర్రున జారి రింగుబోర్లు కమ్మేసింది. దాంతో ఇద్దరు రైతులు సజీవంగా ఇసుక దహనమయ్యారు. చలివాగు పరివాహక ప్రాంతంలో అనేక చోట్ల డంప్ లు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. యథేచ్ఛగా అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించడం గమనార్హం. ఇలాంటి తంతు కొనసాగిస్తున్న క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కట్టడాలకు ఇసుక కరువయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. కాగా ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. మొగుళ్ళపల్లి, ఇస్సీపేట, పరకాల, చర్లపల్లి, వరికోల్ ప్రాంతాలలోని ఇసుక రవాణా డంప్ లపై చర్యలు తీసుకుని స్వాధీనం చేసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మహిళా దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహణ**

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 8

పాలకుర్తి నియోజకవర్గంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, గౌరవ శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆదేశానుసారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ నాయకులు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్లాక్ మరియు వివిధ మండల మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళా శక్తికి గౌరవ సూచకంగా పలువురు మహిళా నాయకులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం నుండి బ్లాక్ మరియు వివిధ మండలాల మహిళా అధ్యక్షులను మహిళ నాయకులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల సమాజ హితం కోసం వారి కృషిని ప్రశంసిస్తూ, నాయకత్వ పాత్రలో ఉన్న ప్రతి మహిళను ప్రోత్సహించారు.తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ గారు మాట్లాడుతూ,ఈ రోజు సన్మానిస్తున్న మహిళా నాయకులు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిగా నిలుస్తారని. పాలకుర్తి నియోజకవర్గంలో మహిళల హక్కులను, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా నాయకత్వం అంకితభావంతో పని చేస్తుందని" తెలిపారు.వివిధ మండల మహిళా అధ్యక్షులు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలి. రాజకీయాల్లో, సామాజిక రంగాల్లో మహిళల పాల్గొనటాన్ని ప్రోత్సహించాలి. మహిళా శక్తి వెలుగులోకి రావాలి, ప్రతి మహిళ ముందుకు రావాలి.పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. పార్టీలో మహిళల ప్రాధాన్యత పెరుగుతోంది. మహిళల రక్షణ, అభివృద్ధికి పాలకుర్తి నియోజకవర్గ నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాయపర్తి మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పురుషుల ఆలోచనా విధానం, ధోరణి, దృక్పథం హేతుబద్ధత, శాస్త్రీయత కలిగి ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది

**కే డి సి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. మాలతీలత**

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) మార్చ్ 8:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని,నేడు జన విజ్ఞా!!!నవేదిక భవన్,దీన్ దయాళ్ నగర్ నందు హన్మకొండ జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం!!!అధ్యక్షత వహించగా,మహిళా ప్రస్థానం: గతం !!!వర్తమానం !!!భవిష్యత్తు!!!!అనే





అంశం పై ముఖ్య ఉపన్యాసకురాలుగా డా.ప్రతికంఠం మాలతీ లత , సహాయ ప్రొఫెసర్,కాకతీయ ప్రభుత్వ కళాశాల మాట్లాడుతూ, మహిళలు!!గతం లోని కష్టాలను,మూఢాచారాలను!!!అధిగమించి , సామాజిక,ఆర్థిక స్వేచ్ఛను సాధించి నప్పటికీ రాగద్వేషాల స్వేచ్ఛ కొరకు ఎవరో ఒకరిపైన ఆధార పడి ఉండాల్సిన అవసరం నేటి మహిళ కు ఉందని.. మహిళలను సహజ ప్రకృతి బేధానికి ముడి పెట్టి, సామాజిక బేధాలను పాటించడం జరుగుతుందని, ఎదుర్కోవడం ఎక్కువయ్యిందని, పురుషుల ఆలోచనా విధానం, ధోరణి, దృక్పథం హేతుబద్ధత, శాస్త్రీయత కలిగి ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రో. కె . లక్ష్మా రెడ్డి , రాష్ట్ర జ.వి వే ఉపాధ్యక్షులు స్పందిస్తూ, స్త్రీలు అన్ని రంగాల్లోనూ ఉన్నప్పటికీ, స్త్రీలపై వివక్ష కొనసాగుతుందని,, ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించి,ఎదిగే ప్రోత్సాహం అందిస్తేనే సామాజిక సమతుల్యత సాధ్యం అన్నారు.మహిళలు మోనంగా ఉండకుండా ప్రశ్నించే తత్వాన్ని ,పిల్లలను శాస్త్రీయ దృక్పథం తో పెంచాలని అన్నారు. ఈ కార్య క్రమంలో జ.వి.వే సమత విభాగం కన్వీనర్ సాగంటి మంజుల, అమ్మాయిలకు సామాజిక జాగ్రత్తలు చెప్పి తల్లిదండ్రులు,అబ్బాయిలకు ఎందుకు నైతిక విలువలు నేర్పట్లేదు? అని కవిత వినిపించారు. విశ్రాంత ఎంఈఓ భిక్ష పతి మహిళా శక్తి పై కవిత వినిపించారు. రాష్ట్ర జ.వి.వే పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ ధర్మప్రకాష, రాష్ట్ర బాధ్యులు సుమలత , డా.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, మరియు జవివే బాధ్యులు పి వేణు, టి.సదాశయ శ్రవణ్, .వి శ్రీనివాస్, పి. ఉమా మహేశ్వర రావు, కుమార స్వామి, శ్రీనివాస్, బి. బిక్ష పతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సేవలు అద్భుతం సిబ్బందికి సన్మానం చేసిన ఏసీపీ

పరకాల మార్చి 8 (ప్రభాత వార్త )

పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని పరకాల ఏసీపీ సతీష్ బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పరకాల పోలీస్ స్టేషన్‌లో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అన్ని కేసుల్లో ధైర్యంగా డీల్ చేస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. అనంతరం మహిళ సిబ్బంది కేకు కోసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ శ్రీలత, సంధ్యారాణి, సంగీత, పరకాల ఎస్ఐలు రమేష్ ,శివకృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.







# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న.. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి

ప్రభాతవార్త సుబేదారి:

కమ్యూనిటీ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ వైరుధ్యాన్ని ప్రారంభ దశలోనే పరిష్కరించడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చు... హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్



పాల్. చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. తేదీ 8.3.2025 శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గారు హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయ శంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాధ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసు సిబ్బందికి సన్మానం.

శాయంపేట మార్చి 8 ,ప్రభాత వార్త :

పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని పరకాల ఏసీపీ సతీష్ బాబు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాయంపేట పోలీస్ స్టేషన్‌లో పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అన్ని కేసుల్లో ధైర్యంగా డీల్ చేస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను



ఒక్కటి చేస్తున్నారన్నారు. అనంతరం మహిళ సిబ్బంది కేకు కోసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, మహిళా కానిస్టేబుల్ లులీనా, స్రవంతి, ఆసియా బేగం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళలకు సన్మానం



**ములుగు, మార్చి 8, ప్రభాత వార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగుంట కృష్ణాలయంలో వాసవి క్లబ్ రామప్ప 107ఏ మరియు ఆర్యవైశ్య మహాసభ వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా వారు సంయుక్తంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగులు మరియు సీనియర్ మహిళా సిటిజన్లు 25 మంది హాజరయ్యారు.సభాధ్యక్షులుగా కొమురవెల్లి కోటిలింగం,కట్కం శివకుమార్ వహించగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ , శ్రీరాం రమేష్ హాజరయ్యారు.సభాధ్యక్షులు హాజరైన మహిళలందరికి శుభాకాంక్షలు తెలియ జేశారు.మహిళలందరు కన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్రపట అలంకరణ గావించి, జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం అమ్మవారి ప్రార్ధన గీతం ఆలపించారు.ముఖ్య. అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ గారు మాట్లాడుతూ నేడు ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు.ఇంకా ఎదగాలని, విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయంగా కూడా ఉన్నత పదవులు చేపట్టాలని జాతీయ స్థాయిలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పదిల పరుచు కోవాలని నేడు డిల్లీ ముఖ్యమంత్రి కూడా ఆర్యవైశ్య మహిళ అని ఉదహరించారు. చెప్పకోవడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు.మహిళా సాధికారత ఇంటి నుండే మొదలు కావాలని.మహిళ తన తోటి మహిళకు సపోర్టుగా ఉండాలని అన్నారు.జిల్లా మహిళా అధ్యక్షురాలు కటకం మానస మాట్లాడుతూ పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.ఆటలు పాటల పోటీలతో ఆద్యంతం అలరింపజేసి అంగరంగ వైభవంగా మహిళలందరికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కొండ్లె సరస్వతీ రమణయ్య,రేపాల గీతా సత్యనారాయణ, రంజిత్, కొమురవెల్లి లిఖితా హరినాధ్,కొండ్లె కవిత కృష్ణమూర్తి, తొడుపునూరి సౌజన్య కిశోర్, గౌరి శెట్టి శాలిని శివప్రసాద్ రమేశ్ రాజమణి, శ్రీరాం సుధారాణి రమేష్,ఇమ్మడి సుజాత సత్య నారాయణ,వేణు కళావతి,వనజ,రేపాల రమాదేవి అంజనేయులు ఓమ సాంబయ్య ,సౌజన్య కిశోర్ దంపతులు హాజరయ్యారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి.

శిరీష, జిల్లా సంక్షేమ అధికారిణి.

**ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర ఆదేశాల మేరకు ఆదివారం రోజున ములుగు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో జిల్లా స్థాయి లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్. ధనసరి అనసూయ గారు ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా లో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచినవారికి ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు కూడా గౌరవ మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ గార్ల చేతుల మీదుగా అవార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. మన ములుగు జిల్లాలోని మహిళా ఉద్యోగులు మరియు మహిళలు అందరూ పెద్దఎత్తున ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :** పి.ఆర్.టి.యు టి.ఎస్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంక్షేమ భవన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీమతి అజ్మీరా ప్రమీల గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా.అనూష, డా.నీహారిక లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాలలో అభివృద్ధి చెంది మహిళా సాధికారత దిశగా ముందుకు వెళ్ళాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రతి మహిళ ఒక అమ్మగా, ఆదిశక్తిగా, అంతరిక్షంలో ప్రయాణించే కల్పనా చావ్లా గా, దేశ పాలన వ్యవస్థను నడిపించే దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము లా, ఆర్థికవేత్త నిర్మల సీతారామన్ గా ,ఆధ్యాత్మిక శక్తిగా, ఆది పరాశక్తిగా, సుధామూర్తిగా, ఆకాశంలో సగం అంటూ... నేటి తరం అబలకాదు సబల అంటూ అనేక రంగాలలో ప్రావీణ్యత సంతరించి భావితరాలకు బ్రతుకు బాటలను వేసే స్త్రీ మూర్తిగా తల్లిగా, చెల్లిగా, ఆలీగా, అక్కగా, ఆత్మీయురాలుగా, అనేక బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించే గొప్ప మహిళగా, కీర్తించబడాలని వారు అన్నారు. అంతేకాదు ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని అంటారు. అందుకే స్త్రీకి ఒక గొప్ప స్థానాన్ని కల్పించడం జరిగింది. సమాజంలో నేడు మహిళా దినోత్సవం జరుపుకోవడం అందుకు ఉపాధ్యాయులుగా మమ్మల్ని సత్కరించడం మాకెంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయినిలు ఈ కార్యక్రమంలో అన్నారు. అనంతరం జిల్లాలోని 50 మందిఉత్తమ మహిళా ఉపాధ్యాయి నిలను శాలువా, ప్రశంసా పత్రంతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర బాధ్యు రాలు ప్రభావతి గారు, అనసూర్య గారు, జిల్లా బాధ్యురాలు అన్నపూర్ణ,జి.సి.డి.ఓ రమాదేవి గారు,గెజిటెడ్ హెచ్.ఎం లు రాధిక, ప్రేమలత, ఆయేషా కౌసర్, గా ర్లైలు ప్రిన్సిపాల్ లు రేవతి, నర్మదా బాయి,ఝాన్సీ గార్లు మరియు పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ వేం యాకూబ్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం గారు, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ముకుందరెడ్డి, రాజయ్య, శివప్రసాద్,కమలాకర్,తులసీరాం,లయీమ్,అంగోతు రాజు ,స్వరూప్ సింగ్ మరియు మాతంగి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాల్లో రోడ్లు ఇప్పట్లో అయెనా?

నత్తనడకన పనులుచేస్తున్న కంట్రాక్టర్ ,
మొరంపోసి వదిలేసె రోలింగు చేయని నిర్లక్షం
నాణ్యతలేకుండా చేస్తున్నడని ఆరోపనలు,
బందాల, బొల్లెపెల్లిరోడ్లు గాలిపనులేనా?



**తాడ్వాయి ప్రభాతవార్త (08మార్చి)** అడవి గ్రామాలరోడ్ల పనులు ఇప్పట్లో అయెనా? అనేది సందేహాలు వస్తున్నారు.మండలం లోని పొచాపురం నుంచి బందాలకు తార్ పనులు చేసేందుకు మొరం పోశారు. నీల్లుపోసి రోలింగులేదు.వట్టిగనే మొరంపోశారు. నాలుగు కిలోమీటర్లు రూ5 కోట్లపనులు, అదేవిధంగా లింగాల నుంచి బొల్లెపెల్లి దాక ఇదె విధంగా చేస్తున్నారు. సంబందిత శాఖ అధికారులు కూడ రోడ్డుపనులను పరశీలించిన దాఖలాలు లేవంటున్నారు. యుద్దప్రాతిపదిక చేయాలని కాంట్రాక్టర్లకు చెప్పారు. పనులు నాణ్యతగా చేసేవిదంగా చూడాలని అధికారులను మంత్రి సీతక్క గట్టిగనే చెప్పారు. అయినప్పటికి కాంట్రాక్టర్ల బుద్ధిమారడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి కోట్లరూపాయలతో చేస్తున్న ఈరోడ్లు ఐటిడిఏ ద్వారచేస్తున్నట్లుంది. అతీ,గతీలేనట్లుగా ఉందంటున్నారు. వర్షాకాలం రాముందె రోడ్లుపూర్తి కావాలని ఈప్రాంత గిరిజనుల నుంచితనకు మాటరావద్దని మంత్రిపదే పదె అదికారులకు, కాంట్రాక్టర్లు కు చెప్పారు. ఎంతచెప్పినా కుక్కతోక వంకరె అనెవిధంగా పనులు చేస్తున్నారు. ఐటిడిఏ అధికారుల పర్యవేక్షన చేస్తెకథా రోడ్లు స్పీడుగా అయ్యేది. చాలాదూరం అడవిలొ అన్నదికథా మెల్లగా చేద్దామనె ఆలోచన కాకుండా తొందరగా పూర్తిచేస్తె మంజూరిచేసిన వాల్లకు మాటరాదు గిరిజనులకు రోడ్డుసౌకర్యం కలుగును. రోడ్లనిర్మాణాలు పూర్తయితె ఈగ్రామాలలొ శతాబ్దాల గిరిజనుల కళనెరవేరినట్లవుతుంది.

## సఖి సెంటర్లో మహిళా దినోత్సవం వేడుకలు

న్యాయ విజ్ఞాన సదస్సు




**ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని సఖి వన్ స్టాప్ సెంటర్ మరియు చైల్డ్ లైన్ సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు మాట్లాడుతూ, మహిళలు సామాజికంగా , ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడే భారతదేశమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎదగాలని, పురుషులతో పాటు మహిళలకు కుడా సమాన హక్కులు ఉన్నాయని,అవి ప్రాథమిక మానవ హక్కులు, విద్య హక్కు, పనిచేసే హక్కు, సమానవేతనం పొందే హక్కు, భద్రత హక్కు ఉన్నప్పటికీ ఇంకా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు ఈ ప్రాథమిక స్వేచ్ఛ కోసం పోరాడుతూనే ఉన్నారని, ప్రతి అమ్మాయి పాఠశాల కు వెళ్ళినప్పుడు, ప్రతి స్త్రీ భయం లేకుండా పని చేయగలిగినప్పుడు మరియు ప్రతి గొంతుకు సమానంగా విలువ ఇచ్చినప్పుడు మాత్రమే నిజమైన సమానత్వం సాధించపడుతుందని అన్నారు. మహిళల కోసం అనేక చట్టాలున్నాయని,ప్రతి చట్టం పై అవగాహన కలిగి ఉండాలని,మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,సఖి సెంటర్ సి ఏ లావణ్య, కౌన్సిలర్ కల్పన, లీగల్ కౌన్సిలర్ ప్రణయ్ ప్రసాద్, కేస్ వర్కర్ మోనిక, పారా మెడికల్ స్టాఫ్ రాధ, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రజిని, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవమ్మను సన్మానించిన కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్

**ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :**



కెవిపిఎస్ కుల వివేక్షత వ్యతిరేక పోరాట సంఘం ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య అద్వారం లో పందికుంట గ్రామంలో ఏఎన్ఎం ధరం సోత్తు దేవమ్మ గారిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ మరియు ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య గార్లు మాట్లాడుతూ..భూమితో పాటు సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు అని మనం భారతీయుల మాతృదేవోభవ అని దైవంగా పూజిస్తాం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించేవారు రాణించని రంగం అంటూ ఉన్నదంటే అతిశక్తి కాదు తల్లిగా గృహానిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవని వెలకట్టలేవని ఆయన ఘనంగా భూపాల్ నగర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ..అంకం మాధవి సబ్బుల నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలా పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**వివక్ష,భయం లేని సమాజాన్ని తెచ్చుకుందాం.**
**ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మంచాల కవిత, కందుల రాజేశ్వరి.**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

వివక్ష, భయం లేని సమాజాన్ని తెచ్చుకుందాం ,హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం పోరాడటానికి మహిళలందరూ ముందుం డాలి అని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మంచాల కవిత, కందుల రాజేశ్వరి లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పసర గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్య క్షులు మంచాల కవిత, కందుల రాజేశ్వరి లు మాట్లాడుతూ, వివక్ష భయం లేని సమా జాన్ని తెచ్చుకుందాం. ప్రపంచంలో ఏ పోరాటమైనా సరే మహిళల భాగ్యస్వామ్యంతోనే విజయాన్ని సాధించాయని అన్నారు. మహిళా దినోత్సవం మహిళలు తమ శక్తితో తెచ్చుకున్న స్ఫూర్తినిచ్చే రోజు అన్నారు. ఆధునిక మహిళ అన్ని రంగాలలో దూసుకెళ్తుంటే, మరోవైపు అనేకమంది మహిళలు ఇప్పటికీ ఆ భద్రతలో ఉంటూ హింసకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఎంత విద్యా వంతురాలైన సరే పురుషునికి ఒదిగి



ఉండాలనే భావన సమాజం నుంచి పూర్తిగా తొలగి పోలేదని అన్నారు. మద్యం డ్రగ్స్ తో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు తమకు ఎదురయ్యే దాడులను ముందే పసిగట్టి ఎదుర్కొనేలా అప్రమత్తం కావాలని సూచించారు. ఇప్పటికీ రాత్రి 10 దాటితే మహిళ ఒంటరిగా తిరగలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. మహిళలంతా ఐక్యం కాకుండా ప్రభుత్వాలు కుట్రలు చేస్తూనే ఆరోపించారు. సాంకేతికత రోజు రోజుకు పెరుగుతున్నా మహిళల పట్ల ఇంకా వివక్ష ఇంకా కొనసాగుతుందని వారు అన్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా, సామాజికం గా, రాజ కీయంగా అన్ని రంగాలలో ముందుండాలని వారు తెలియ జేశారు. పురుషులకు మహిళలు ఏమాత్రం తక్కువ కాదని కానీ మగవాళ్లకి ఆరువందల రూపాయలు కూలి ఇస్తే ఆడవాళ్ళకి మూడు వందల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు అంటే సమానత్వం ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా అర్థమవుతున్నదని ఇలాంటి అసమానతలే మహిళల అభివృద్ధికి ఆటంకం అని వారు అన్నారు. మహిళలకి ఉచిత బస్ ప్రయాణం వలన వారికి కేటాయించిన సీట్లలో వాళ్ళే కూర్చోవడానికి హక్కు లేని పరిస్థితి రోజూ కనిపిస్తూనే ఉన్నదని అన్నారు. పేరుకు మాత్రమే మహిళలు మహారానులు అని రాజకీయ నాయ కులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తారు కానీ ఆచరణలో మాత్రం పాటించరు అని వారు విమర్శించారు. ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్న ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకపోవడం మహిళలను అవమానించడమే అని అన్నారు. పార్టీలు, నాయకులు సభలు, సమా వేశాల పేరుతో మహిళలను రాజకీయ కూలీలుగా మారుస్తున్నారని ఈ పద్ధతి మారాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు సువర్ణ,సంకినేని రాజేశ్వరి గోసులమణెమ్మ, కళ్లెం కళమ్మ,నాగేశ్వరమ్మా, కవిత, తిరుపతమ్మ, మంగమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో మహిళను చంపారా?...చనిపోయిందా,,!!

*తాడ్వాయి ప్రభాతవార్త (08 మార్చి)*

ఓమహిళ మృతదేహం తాడ్వాయి సమీపంలో కొండపర్తి అడవుల్లో గుట్టపై కనిపించడం విస్మయ పరుస్తుంది. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రానికీ ఏడుకిలోమిటర్ల దూరంలో కొండపర్తి కి సమీపంలో దుర్గంగుట్టపై మహిళ మతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం. హుటా హుటిన పోలీసులు గొత్తెకోయలను అప్రమత్తం చేసి అక్కడికి చేరుకున్నారు. గుట్టపై చెట్టుకింద పడుకున్నట్లుంది. మహిళను చంపారా? లేక చనిపోయిందా! అనే ఆసక్తికరమైన సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళ మృతిపై గొత్తెక,య గిరిజనులను పోలీసులు గూట్టపైనె ప్రశ్నించినట్లు తెలసింది. కాని కొత్తికోయలు మాత్రం మర్మం విప్పిచేప్పడం లేదు. మాకుతెలియకుండా పోయింది. ఇప్పుడు చనిపోయి కనిపించింది అనడంవెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మతదేహన్ని గుర్తించుటకు రీరం లేకుండా ఒంటిపైవేసుకున్న బట్టలు కలేబరంఉంది తలకు చుట్టుకుని తువ్వాలు కనిపిస్తుంది. పోలీసులు విషయాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కొండపర్తి



అడవిలో దుర్గంగుట్టపై మహిళా మృతిచెందడం పలు అనుమానాలు వస్తున్నాయి. మిస్టరీగా మారకుండా పోలీసులె చేదించాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈమద్య కాలంలో గొత్తెకోయ గూడెంలలో సైతం హత్యలు గొడవలు పెట్టుకొని కర్రలతో కొట్టిచంపడం, ప్రేమలు ప్రేమించడం, ఎత్తుకెల్లడం నచ్చకపోతె హత్యచేయడం వంటివి ఈమద్యన చోటుచేసు కుంటున్నాయి. ఇదెమండలం నార్లాపురం తక్కెళ్లపాడు గూడెంలో తనభర్త అదేగూడెంలో వేరేమహిళతొ మాట్లాడటం సహించలేని భార్య మరొక మహిళని వెదురు కట్టెలతొ కొట్టుతె మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. దుర్గం గుట్టపై సంఘటన కూడ ఏదో సంఘటన దారితీసి ఉంటుందా? అనె అనుమాన స్పదంగా ఉంది. పోలీసుల అదుపులో గొత్తెకోయలు,? పోలీసులు గొత్తెకోయలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న తెల్సింది. దుర్గం గుట్టపై మహిళ మృతి శనివారం వెలుగులోకి వచ్చించింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నట్లు సమా చారం. ఆగుట్టకు సమీపంలో ఉన్న గూడెంలోని గొత్తెకోయ గిరిజనులను మహిళ మృతిపై పలువిషయల అడిగి విచారిస్తున్నట్లు తెల్సింది. ఏది ఏమైన మహిళచనిపోయిందా? చంపారా? గొడవలు పెట్టుకుని ఉఅటారనెది అను మానాలు వస్తున్నాయి. ఈవిషయం పోలీసులకు ఎలా తెల్సింది అనెది ప్రశ్నార్థకంగా మారింది. గూడెం తగాదాలె మహిళా మృతికి దారితీశాయా? మిస్టరీగ మిగలకుండా పోలీసులు చేదిస్తారని అనుకుంటున్నారు.

# ములుగు జిల్లా కు ఎం ఎల్ సీ కేటాయించాలి

**బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్**

**గోవిందరావు పేట ప్రభాతవార్త** మండల కేంద్రం లో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నర్సింహ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు మురహరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ,గత రెండు దఫాలుగా (2018 మరియు 2023)వెనుక బడిన ములుగు జిల్లా లో బి ఆర్ఎస్ పార్టీ ఎం ఎల్ ఏ అభ్యర్థులు ఓటమి చెందగా పార్టీ జిల్లా లో వెనుకబడిందని, తెలంగాణ ఉద్యమం లో అందరూ ఒక్క తాటిపై వచ్చి తెలంగాణ వాదాన్ని గెలిపించారని, కానీ క్రమేణా జిల్లా లోసరైన నాయకత్వం ను పార్టీ అధిష్టానం గుర్తించడం లేదని తెలిపారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నర్సింహ నాయక్ మాట్లాడుతూ, ఎం ఎల్ సీ గా ములుగు నియోజకవర్గం కు ఇంత వరకూ అవకాశం రాలేదని ఇప్పుడు అవకాశం ఇచ్చి జిల్లా లో పార్టీ ని కాపాడాలని కోరారు.ములుగు జిల్లా పార్టీ నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మెడిదల వెంకన్న, అజ్మీరా సురేష్, అకినేపల్లి రమేష్, మునిగాల వెంకన్న, కొండి రమేష్,, ఇంద్రారెడ్డి, దావీదు తదితరులు పాల్గొన్నారు..



# ఏటూరునాగారం వార్త

## కూలీలతో వెళ్తున్న వాహనం బోల్తా..

*ఏటూరునాగారం రూరల్, మార్చి 08,ప్రభాతవార్త :*





మండలంలోని రామన్నగూడెం కమలాపురం మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మందికి తీవ్ర గాయాలు కాగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మిర్చి కోతకు వెళ్లి తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు

## ముగిసిన అభ్యాసనాభివృద్ధి సర్వే శిక్షణ కార్యక్రమం.

*గోవిందరావుపేట, మార్చి 8, ప్రభాతవార్త :*



ఉన్నత పాఠశాల చల్వాయిలో ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అభ్యాసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈనెల మార్చి 10,11,12 తేదీలలో జరుగు మదింపు శిక్షణా కార్యక్రమానికి గౌరవ ఏ ఎం ఓ కాటం మల్లారెడ్డి గారి అధ్యక్షతన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు శిక్షణా కార్యక్రమం నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పాఠశాలలో అమలు చేయబడుతున్నటువంటి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించుటకు శాంపిల్ సర్వేలో భాగంగా ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పాఠశాలకు వచ్చి రెండవ తరగతి విద్యార్థులకు సర్వే నిర్వహిస్తారని, కావున ప్రధానోపాధ్యాయులు 10,11,12 తేదీలలో రెండవ తరగతి విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని మీ పాఠశాలకు కేటాయించబడిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు సహకరించాలని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు నంద కిషోర్ గారు హాజరు అయ్యారు.ఇట్టి మదింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రెయినర్లు రమేష్, షర్మిల గార్లు మరియు ఎఫ్ ఎల్ లు మరియు సీఆర్పీ లు పాల్గొనడం జరిగింది.

# సమాజానికి నిత్యం స్ఫూర్తినిచ్చేది మహిళలు

**-కేయూ ఫార్మసీ డీన్ ఆచార్య గాదే సమ్మయ్య**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :** కేఎల్ఆర్ ఫార్మసీ కాలేజీలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఆచార్య ఫార్మసి డీన్ సమ్మయ్య హాజరై మాట్లాడుతూ సమాజానికి నిత్యం స్ఫూర్తిని స్తున్నది మహిళలే అన్నారు. స్త్రీ లేనిచో జననం లేదు, గమనం లేదు, సృష్టిలో జీవంలేదు, అసలు సృష్టి లేదని, ప్రాణం పోసే దేవుడు కూడా కంటికి కన పడకుండా ఉంటాడేమో గాని, తన ప్రాణాన్ని ప్రాణముగా పెట్టి జన్మనిచ్చిన తల్లి మాత్రం తన ప్రాణం ఉన్నంత వరకు బిడ్డ కొరకు తలపిస్తూనే ఉంటుం దన్నారు. స్త్రీ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందు తుందన్నారు. అనంతరం మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పురుషోత్తమన్, డాక్టర్ అఖిల ,డాక్టర్ రజిత, నాగేశ్వరరావు బోధన, బోధన నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడే శాయంపేట మండల పద్మశాలి కుల కమిటీ ఎన్నిక.

*శాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త:*

నేటి పద్మశాలి కుల మండల కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడతాయని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్, హనుమకొండ జిల్లా పద్మశాలి ప్రెసిడెంట్ చందా మల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామం నుండి ఐదుగురు గ్రామ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు. శాయంపేట మండల కమిటీని ఎన్నుకునే సమయంలో గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో సహకరించాలని పద్మశాలి గ్రామ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా కోరారు.

## పొగమంచుతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది.

### తీవ్రమైన చలితో వణుకుతున్న జనం.

*శాయంపేట, మార్చి 8, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శనివారం పొద్దున్నే నుండే విపరీతమైన పొగ మంచు దట్టంగా వర్షంలా కురుస్తూ..



ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. దారి నిండా పొగ మంచు కప్పుకొని ఉండటం వల్ల ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక పోవడం తో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. దీనితో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. సూర్యోదయం అయినా కూడా సూర్యుని జాడ కనిపించక పోవడంతో అంతా చీకటి మయంగా కనిపిస్తుంది. దీనివల్ల విద్యార్థులు, ఉద్యోగస్తులు, రైతన్నలు, కూలీలు.. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు, ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.

## రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీ ణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు



శనివారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

## హనుమకొండ జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి గారు, హనుమకొండ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రత్న గారు, మరియు మహిళా మోర్చా టాప్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, మహిళా పారిశ్రామికవేత్తలు మరియు స్వయం సహాయ సంఘ సభ్యులను సన్మానించి, సమాజ సేవలో వారి పాత్రను కొనియాడారు. మహిళల శక్తిని గుర్తించి, వారి సాధనలను ప్రోత్సహించేందుకు బీజేపీ కృషి చేస్తుందన్నారు నాయకులు.

## మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం......

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*ప్రభాతవార్త సుబేదారి:*

58వ డివిజన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున శాలువాతో సన్మానించారు. బహుమతులు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళా సాధికారతకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారుమహిళల రక్షణకు ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారుకాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఓట్లు దండుకొని ... వారిని మోసం చేసిందని అన్నారు. ప్రతినెల మహిళలకు 2500 ఇస్తానన్నారు... ఏడాదిన్నర అయింది 2500 ఏవి అని మహిళలు ఎదురు చూస్తున్నారు... వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తా అన్నారు, వికలాంగులకు 6000 పెన్షన్



ఇస్తా అన్నారు ఏమైంది... పెరిగిన పెన్షన్ ఎప్పుడు వస్తుందని ఆయా వర్గాలు ఎదురుచూస్తున్నారు...500 కే గ్యాస్ సిలిండర్ అని హామీ ఇచ్చారు... ఆ హామీ అమలు అతిగతి లేదు...కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా అన్నారు... మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు ఏవీ అమలు చేయడం లేదుకానీ కేసీఆర్ హయాంలో వృద్ధుల పెన్షన్ 200 కాస్తా 2000 అయింది బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం జరిగింది సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టించడం జరిగింది కేసీఆర్ కిట్టు పేరిట బాబు పుడితే 12000 అమ్మాయి పుడితే 13000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఆడపిల్ల పెళ్లి కోసం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్ష 16లు అందించడం జరిగింది చదువుకునే ఆడపిల్లలకు ప్రత్యేక బాలికల గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగింది బాలింతలను గర్భిణీలను ఆసుపత్రికి తీసుకురావడం ప్రసవానంతరం 104 నెంబర్ వాహనం ద్వారా ఇంటికి చేర్చడం వంటి మహోన్నత కార్యక్రమాలను మహిళల కోసం చేపట్టడం జరిగింది మహిళల సాధికారత కోసం జు బ్బీ ను ప్రారంభించి ఎంతో మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగింది మహిళలకు వడ్డీ రేని రుణాలు అందించడం జరిగింది మహిళ పారిశ్రామికవేత్తలకు 30 రాయితులు కల్పించడం జరిగింది స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడం జరిగిందికార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, నాయకులు పులి రజినీకాంత్, కొండపాక రఘు, స్నేహిత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో రైతు మృతి

*హసన్ పర్తి, మార్చి 08,ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని సీతపేట గ్రామానికి చెందిన మూల కమలాకర్ (50)అనే రైతు శుక్రవారం వడ దెబ్బ తగిలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామరైతు చంద్రమోళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూల కమలాకర్ శుక్రవారం మద్యాహ్నం వరి పొలానికి మందు చల్లడం కోసం వెళ్ళాడు. మందు చల్లుతున్న క్రమంలో ఒక్క సారిగా వరి పొలం గట్టు పై పడిపోవడం చుసిన చంద్రమోళి హుటాహుటిన హనుమకొండ లోని ఓ ఆసుపత్రి కి తీసుకెళ్లడంతో, కమలాకర్ పరిస్థితి పరిశీలించిన వైద్యులు హైదరాబాద్ కు తీసుకుపోవాలని తెలిపారు. దింతో హైదరాబాద్ కు తీసుకుపోతున్న క్రమంలో కమలాకర్ మార్గమాద్యమంలో మృతి చెందినట్లు చెంద్రమోళి తెలిపాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఆయన తెలిపాడు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ రైతు లు కోరుకుంటున్నారు.



## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల మార్చి 8 (ప్రభాత వార్త )*

శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. శనివారం కొమ్మాల జాతర ప్రాంగణ ఆవరణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ



రాజ్, రెవెన్యూ, పారిశుద్ధం, తదితర సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తోలుత శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పారిశుద్ధం, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కలిసి పని చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శన.

*శాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త:*

శాయంపేట మండల కేంద్రంలో హన్మకొండ కలెక్టర్ ఆదేశాల మేరకు, డీఎంహెచ్వో, వైఆర్జి కేర్ సహాయంతో, కళాకారులు రజిని, సందీప్ కళా బృందం చే శాయంపేట బస్టాండ్ కూడాలిలో శనివారం ఎయిడ్స్ పై అవగాహనా, కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఆర్జికేర్, డిఆర్పి ముస్తాక్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి అంటువ్యాధి




కాదని, రక్షణ లేని సెక్స్, కలుషితమైన రక్త మార్పిడి, కలుషితమైన సూదులు సీరంజీలు, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భం దాలిస్తే పుట్టబోయే బిడ్డకు ఈ నాలుగు కారణాలవల్ల హెచ్ఐవి సోకుతుందని అన్నారు. సుఖ వ్యాధులు ఉన్నవాళ్లకు హెచ్ఐవి వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని అన్నారు. హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా, ప్రేమ, ఆప్యాయతలు చూపిస్తే ఎక్కువ కాలం జీవిస్తారని అన్నారు. కళాకారులు పాటలు, పల్లె సుద్దుల నాటకాలు ద్వారా హెచ్ఐవి పై అవగాహనా కల్పించారు. సలహాల ఉచిత హెల్ప్ లైన్ 1097 గూర్చి కూడా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కారోబార్ రమేష్, సూపర్వైజర్స్ రంజిత్, మామిడి స్వప్న, సిబ్బంది, కళాకారులు సందీప్, కృష్ణంరాజు, రజని, కర్ణాకర్, సమ్మయ్య, రమ పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అంకిత్ కుమార్

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శనివారం ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయమునకు చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని అధికారులు నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి మహిళా**

**చట్టాలను దుర్వినియోగం కాకుండా చూడాలి**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్**

**కలెక్టర్ డాక్టర్ సత్య శార ద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి8 ప్రభాతవార్త:*

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి మొదలగు అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే బస్సు సిలిండరు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మరియు మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించారన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రివర్యులు, ఎక్కువమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సంవత్సర మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టు వర్డ్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ (మహిళలు మరియు చిన్న పిల్లలపై చర్యను వేగవంతం చేయండి)ను దృష్టిలో ఉంచుకుని సమాజం మరియు ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలువునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి లచే నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. అంతకుముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ,స్థానిక కార్పొరేటర్లు సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.



## వాల్ పోస్టర్ల కలకలం..

**మావోలకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు**

**తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరిట వాల్ పోస్టర్లు**

**మండలంలోని గోత్తికోయ గుడాల్లో గోడలపై పోస్టర్లు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మావోలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలిసిన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని గోత్తికోయ గుడాల్లో చోటుచేసుకుంది. మండలంలోని ఉన్న గోత్తికోయ గుడాల్లో శుక్రవారం రాత్రి తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరిట మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలిశాయి. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఎన్నడు లేని విధంగా మండలంలో తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో మావోలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు అంటించడం మండల వ్యాప్తంగా చర్చంశనీయంగా మారింది. శాంతియుత జీవనం మన హక్కు, అనుమానిత వ్యక్తుల సమాచారమిద్దాం.. పోలీసులకు సహకరిద్దాం.. మావోయిస్టులు వద్దు అభివృద్ధి ముద్దు అంటూ ఆ వాల్ పోస్టర్ లో ఉంది. ఏది ఏమైనా మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలువడం తీవ్ర చర్చనీయంగా మారింది. కాగా, ఈ పోస్టర్లు ఎవరూ వేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.




## ఆర్థిక అభివృద్ధి మహిళలతోనే సాధ్యం: మాజీ ఎంపీపీ కోడూరి సరోజన

**అన్ని రంగాలలో మహిళలు పోటీ పడడం పురోగతికి చిహ్నం:**

**ఏపీ డి శ్రీనివాస్ రాజకీయాల్లో స్వతంత్రంగా పనిచేయాలి:**

**ఎంపీడీవో వీరేశం చదువుతోనే ఉన్నత శిఖరాలను చేరుకుంటారు:ఎస్సై దివ్య**

*భీమదేవరపల్లి మార్చి 8 ప్రభాతవార్త:*

ముల్కనూర్ గ్రామపంచాయతీ లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోడూరి సరోజన, ఎంపీడీవో వీరేశం వంగర ఎస్సై దివ్య హాజరైన అనంతరం మాజీ ఎంపీపీ కోడూరి సరోజన మాట్లాడుతూ కుటుంబాలలో మహిళల నడవడికతోనే కుటుంబంతో పాటు ఆర్థిక అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పోటీ పడడం సమాజపురోగతికి చిహ్నాం అని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మహిళలను రాజకీయం పదవులను స్వతంత్రంగా విధులను నిర్వర్తించే విధంగా ఉండాలని మహిళలను కోరారు. ప్రతి మహిళ చదువుతోనే సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఎస్సై దివ్య భీమా వ్యక్తం చేశారు. అనంతరం అతిధులు గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని, మహిళా సంఘ సభ్యులను, ఆశా వర్కర్లను, అంగన్వాడీ టీచర్స్ ను, గ్రామ మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అప్పని పద్మ మాజీ ఉపసర్పంచ్ ఆదరి శైలజ, మహిళా సంఘ సి ఏ లు వివో లు, అంగన్వాడి టీచర్లఆశా కార్యకర్తల్లో గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని



జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

*భీమదేవరపల్లి మార్చి 8 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో మహిళా దినోత్సవం కాంగ్రెస్ మహిళా నేతలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున సీనియర్



కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తే ఈ కార్యక్రమానికి వంగర ఎస్సై దివ్య ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేయగా మహిళ కాంగ్రెస్ నేతలు శాలువాతో సన్మానించిన అనంతరం అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో పోటీగా అన్ని రంగాలలో పురోగతి చెందుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవడానికి మానసి కంగా సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతిమండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద సుహాసిని అన్నపూర్ణ విజయ రమాదేవి విజయరెడ్డి కళావతి కృష్ణకుమారి లక్ష్మీ నవ్య రచిత తదితర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వంగర పిహెచ్సిలో మహిళా దినోత్సవం

## గర్భిణీ లకు పండ్లు పంపిణీ

*భీమదేవరపల్లి మార్చి 8 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగరలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున వంగర ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా అప్పయ్య హాజరై గర్భిణీ స్త్రీలను పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళ వైద్య సిబ్బంది అయినా ఏ ఎం ఎం లకు ఆశా వర్కర్ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహ్మాన్, డాక్టర్ రుబీనా, డాక్టర్ రాజశేఖర్ రవీందర్ రెడ్డి అరుణ సూపర్వైజర్ వాణి, మోహన్, పైసల వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# ఈనెల 16న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 16న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం ఈ నెల 16వ తేదీ న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ పర్యటనకు రానున్న సందర్భంగా చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టర్ రిజ్వాన్‌బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో ఆయా ప్రాంతాలు సందర్శించి తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్‌లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరగా స్థలాన్ని చదును చేయించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు చేపట్టవలసి ఉన్నందున అందుకు అనువైన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తూ వెంటనే పరిశుభ్రం చేయించాలన్నారు. తదనంతరం పాలకుర్తి రోడ్డులోని శివునిపల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతూ 800కోట్ల రూపాయలతో ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్‌స్టేషన్ లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థలపరిశీలన చేసి పెట్టుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ ఘన్పూర్ స్టేషన్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా తగిన అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను చేపడుతూ మ్యాపులను రూపొందించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. వెంకటేశ్వరరావు ఇరిగేషన్ ఎస్.ఈ. సుధీర్, విద్యుత్‌శాఖ ఎస్.డిపిఓ స్వరూప,డి. డబ్ల్యూ ఓ ఫ్లోరెన్స్, డిపిఓ స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖలఅధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీమార్గంతోనే పరిష్కారం సులభం

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

జనగామ టౌన్, మార్చి8 ప్రభాతవార్త :

ఇరుపక్షాలు రాజీపడే కేసులను సెటిలన చేసుకుంటేనే సంత్సరకాలం వృధా కాకుండా పరిష్కారం జరుగుతుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. శనివారం జాతీయ లోక్‌అదాలను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ ప్రారంభించారు. ఈందర్భంగా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ కక్షిదారులను ఉద్దేశిస్తూ ఇరు పక్షాలు రాజీపడే కేసులు సెటిల్ చేసుకుంటే సంవత్సరకాలం వృధాకాకుండా పరిష్కారం జరుగుతుందని, డబ్బు కూడా వృధాకాకుండా, ఇరుపక్షాలమధ్య కక్షలు ఉండవు అని తెలిపారు. 29రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించి ప్రథమస్థానంలో ఉన్నదన్నారు. ఈసారి జాతీయ లోక్‌అదాలత్‌లో కూడా తెలంగాణ రాష్ట్రంప్రథమ స్థానంలో ఉండాలని కక్షిదారులకు మీ కేసులు అన్ని పరిష్కరించుకోండి అని తెలిపారు. కక్షి దారులను ఉద్దేశిస్తూ జిల్లా స్థాయిలో కమ్యూనిటీ మీడియేటర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా( ఫ్యామిలీ) కుటుంబ తగాదాలు సివిల్ కేసులను తగ్గించుట కొరకు, కోర్టుకు కేసులు రాకుండా మధ్యవర్తుల ద్వారానే పరిష్కరించుకోవాలి అనే ఉద్దేశంతో కుల మధ్యవర్తులను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే జనగామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మీరు మీ ప్రాంతాలలోనే కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ లోకదాలతో ఆరు బెంచులను 6లోక్ అదాలత్ బెంచ్‌లను వేయడం జరిగిందన్నారు. మొదటి బెంచ్ ప్రధాని న్యాయమూర్తి డి. రవీంద్రశర్మ, మెంబర్‌గా అడ్వకేట్ కే చంద్రశేఖర్, రెండవ బెంచ్ జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ విక్రమ్, మెంబర్ సిహెచ్ కిరణ్‌కుమార్, మూడవ బెంచ్ సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, మెంబర్‌గా అడ్వకేట్ ఎన్. సంధ్యారాణి, నాలుగవ బెంచ్ జి.శశి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మెంబర్‌గా బి.స్వప్న అడ్వకేట్, ఐదవ బెంచ్ కుమారి కే.సందీప ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మెంబర్ జి. రేఖ అడ్వకేట్, ఆరవబెంచ్ డి. వెంకట్రాం నరసయ్య స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరము మొట్టమొదటి కేసుగా ఈరోజు ప్రీ లిటిగేషన్ కేసు పరిష్కరించారు. ఆ తర్వాత జిల్లా కోర్టులో ఉన్న ఆరు పెంచులు సివిల్ ,క్రిమినల్, మోటార్ ఆక్సిడెంట్ ,ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్, ఫ్యామిలీ కేసులు మొదలగు అన్ని రకాల కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. మొత్తం సివిల్ కేసులు135 మోటార్ యాక్సిడెంట్ కేసులు14వేలు, రూ.59.75లక్షలు, క్రిమినల్ కేసులు-4959,ప్రీ లిటిగేషన్ కేసులు-353, మొత్తం కేసులు పరష్కరించడం జరిగిందన్నారు. పరిష్కరించబడిన కేసులు మొత్తం 5461, రూ.1,03,80,378 రూపాయలు లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ పరిష్కరించుకున్న కక్ష దారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



## పునఃప్రారంభం కానున్న ప్రజావాణి కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 10వ(సోమవారం) తేదీ నుంచి ప్రారంభం కానుంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదాపడిన విషయం విధితమే. అయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) ముగిసినందున తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లాకలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినతుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 10 (సోమవారం) నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌లో అలాగే మండలస్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, తమ అర్జీలతో ఈ ప్రజావాణిని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బాల్యవివాహాలను ప్రోత్సహించరాదు...

నర్మెట, మార్చి8 ప్రభాతవార్త :

బాల్యవివాహాల ప్రోత్సహించరాదని ఎస్ఐ నైనాల నాగేష్ తెలిపారు. నర్మెట మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమావేశం మందిరంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా




ఏర్పాటుచేసిన సమావేశం పంచాయతీ కార్యదర్శి కాంతకట్ట శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నగేష్ హాజరై మాట్లాడుతూ మహిళలకు చిన్నతనంలోనే వివాహం చేసినట్లయితే వచ్చే కష్టాలను గురించి పూర్తిగా వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించినప్పుడే మహిళల్లో ధైర్యం వస్తుందని తెలిపారు. సమాజంలో వివక్ష పూర్తిగా తొలగిపోలేదని, నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గ్రామాల్లో మహిళలు సాధికారిత సాధించాలన్నారు. అన్నింటికి మూలం విద్యఅని తల్లిదండ్రులు ఆడపిల్లలను చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా మహిళా దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో పీసీలు డి.రాములు, బండి కావ్య, తేజావత్ దివ్య, మమత, మేకల ప్రియాంక ఏఎన్ఎంలు సుల్తానా కరుణ అంగన్వాడీలు ఆశాలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠినచర్యలు

### -ఎస్ఐ హమీద్

బచ్చన్నపేట, మార్చి8 ప్రభాతవార్త :

అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హమీద్ హెచ్చరించారు. బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన దాచేపల్లి అశోక్, కొన్నె గ్రామానికి చెందిన వారు యాట నరేష్ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ హమీద్ తమ సిబ్బందితో కలసి దాడిచేసి రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసు నమోదు చేశారు. 0ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా, జూదం, పేకాట, గంజాయి, పాన్ పరాగ్ నిషేధిత అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

### - విద్యుత్‌శాఖ జనగామ టౌన్ ఏఈ సౌమ్య

జనగామ టౌన్, మార్చి8 ప్రభాతవార్త :

విద్యుత్ సరఫరాలో ఈనెల 9న అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ జనగామ టౌన్ ఏఈ బి.సౌమ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ గ్రెయిన్ మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోగల వినియోగదారులకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 9గంటలనుంచి 11గంటల వరకు వీవర్స్‌కాలనీ, గ్రెయిన్ మార్కెట్, గీతనగర్, వికాస్‌నగర్, గిర్నిగడ్డ, బాణాపురం, ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాలో విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌శాఖతోపాటు సబ్బందికి సహకరించాలని తెలిపారు.

# డివిజన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట డివిజన్‌లోని పలు మండలాలతో పాటు పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిప్ మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జోనాతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఆర్డీవో ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సమాజంలో స్త్రీల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవోను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ప్రతిభ స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఐ అరుణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మగ్గం, టైలరింగ్ శిక్షణ తీసుకున్న వారికి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ కార్యదర్శి గిరిగాని సుదర్శన్‌గౌడ్, రాయబోస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అక్షర స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి బాలాజి విద్యాసంస్థల అధినేత రాజేంద్రప్రసాద్‌రెడ్డితో-వనజలు హాజరయ్యారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళలకు సన్మానం చేశారు. ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సువర్ణ, బాలవికాస సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గీతాంజలి డీజీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, సబ్‌జైలర్ లక్ష్మిశృతిలతో పాటు డీజీ స్కూల్ ప్రిన్సిపాల్ గుడిపాటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట చంద్రకళ వరంగల్ జిల్లా అద్యక్షురాలు పాల కవిత బీరు భారతి, శైలజ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ఎంపివో శ్రీధర్‌గౌడ్ అన్నారు. మండలంలోని పోనక్ గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ పనినైనా సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు రాణి, స్పందన, పంచాయతీ కార్యదర్శి కావ్య, సిఎలు సరస్వతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:**ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నెక్కొండ గ్రామ పంచాయతీ ఆవరణంలో మహిళలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మహిళా శక్తిగా ఎదగాలని మహిళల స్వయం సమృద్ధి సాధించి సమాజామే అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, మహిళలు స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకిత కావాలని కోరుకుంటూ ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్, కోటి మంది మహిళలను కోటీశ్వర్లును చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 ఆర్టీసిలో మహిళా సమైక్య సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా బస్సులకు యజమానులను చేసి వారిలో అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దుర్గాల అశోక్, ఎండి పాషా, వడ్డె సంతోష్, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి మహిళా కౌలు రైతును ప్రభుత్వం ఆదసుకోవాలి

**-మృతురాలి కుటుంబానికి**

**ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన గందం లక్ష్మి ఇటీవల అప్పుల బాదతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు సంఘం శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి మహిళా కౌలు రైతు కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలన్నారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌కు మిర్చిని అమ్ముటకు తీసుకుపోవడం జరిగిందన్నారు. ధర లేకపోవడంతో దిగుబడి రాక మరోపక్క అప్పుల బాదతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. ఎంజిఎంలో చికిత్స పొందుతూ మృతిచెందిందన్నారు. ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారన్నారు. పది లక్షల రూపాయలు అప్పు కావడంతో అప్పును ఎలా తీర్చాలనే బెంగతో ఆత్మహత్య చేసుకుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.25వేలు ప్రకటించాలన్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మృతురాలికి భర్త మొగిలి, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి లడె మోహన్‌రావు, గుండెకారి రాజేశ్వర్‌రావు, మాజీ సొసైటి చైర్మన్ శోభన్‌బాబు, ఆడెపు రాజు పాల్గొన్నారు.



## విద్యా ఉపాధి చట్ట సభలలో మహిళలకు సగం రిజర్వేషన్ ఇవ్వాలి

నల్లబెల్లి, మార్చి 8, ప్రభాతవార్త



బీసీ హక్కుల సాధన సమితి నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. చీకటి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా చింతకింది కుమారస్వామి, బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట చంద్రకళ పాల కవిత జాతీయ మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనె శ్రీదేవిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థల్లో చట్ట సభలలో మహిళలకు సగం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించి మహిళా రైతు వ్యవసాయ కార్మికులకు పింఛన్లు ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళలపై లైంగిక వేదింపులు అత్యాచారాలు అరికట్టాలన్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. అశ్లీలత పెంపొందిస్తున్న సంస్కృతి పూర్ణ వెబ్సైట్లను నిరోధించాలన్నారు. దేశంలో వ్యవసాయ రంగంలో నూటికి 70 శాతం పనిచేస్తున్నటువంటి మహిళలకు కావలసిన అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్యాన్ని అందించాలన్నారు. చదువుకుంటున్న అమ్మాయిలకు ర్యాంకులతో సంబంధం లేకుండా ఉన్నత చదువులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. చిరు వ్యాపారులైన మహిళలకు వడ్డీ రహిత రుణాలు ఇప్పించాలన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా మహిళలకు ప్రభుత్వం ఆర్థికంగా సహకరించాలన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో మహిళలు రాణించడం కోసం మహిళలు కృషి చేయాలన్నారు. మాచర్ల లత, ఉడుత స్వప్న, ఓడేటి సుగుణ, సామల హారిక, ఉడుత రాజమణి, కోండ్లె నాగలక్ష్మి, తిరునగరి సుమంజలి, భూస పూలక్క, కుమారస్వామి, జక్కుల రవి, కోల లింగయ్య, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నల్లబెల్లి, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని మామిళ్ళవీరయ్యపల్లి గ్రామానికి చెందిన పెంతల సరోజన- నర్సిరెడ్డి దంపతుల కుమారుడు సుమంత్-సుస్మిత రిసెప్షన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త



చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని హెచ్‌ఈవో సాంబయ్య అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో శనివారం ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ముందుగా అన్ని రకాల వ్యాక్సిన్‌లను పరిశీలించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం, క్షయ వ్యాదుల నుండి రక్షించుకోవచ్చున్నారు. గ్రామాల్లో గర్భినీ స్త్రీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. 37 సంవత్సరాల పైబడిన వారికి బీపీ షుగర్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ వేసవిలో సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. టీకాలు చిన్నపిల్లలకు వేయడం వల్ల ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు సునిత, రాజ్యలక్ష్మి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. రాజికి సంబంధించిన 54 కేసులతో పాటు అడ్మినిస్ట్రేషన్‌కు సంబందించి 10 కేసులు, ఎక్సైజ్ విభాగానికి సంబంధించి పది కేసులు ఎస్‌పిసికి సంబందించిన 621, పిఎల్‌సికి సంబందించిన 10 కేసులలో జరిమానాలు విధించి కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కోర్టు జడ్జి ప్రదీప్, జూనియర్ సివిల్ జడ్జి బీజిబి చంద్రప్రసన్న, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మినారాయణలతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట పాక రవికుమార్‌లు పాల్గొన్నారు.

## పోలిస్టేషన్‌కు చేరిన పది పరీక్షల ప్రశ్నపత్రాలు

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త

పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం చెన్నారావుపేట పోలీస్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ పరీక్షలు ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షల సెట్-2 ప్రశ్నాపత్రాలు బందోబస్తు నడుమ పోలిస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాలను పోలిస్టేషన్‌లో భద్రపరిచారు. రూట్ ఆఫీసర్లు కొర్ర సారయ్య, శ్రీరామోజు మోహన్‌రావు ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, చీఫ్‌కస్టోడియన్‌లు పాపమ్మ, వెంకట్రామం, డిపార్టుమెంట్ అధికారులు వెంకటరావు, నర్సయ్య, రామ్‌చందర్, సిబ్బంది సర్వర్‌అలి, గుల్లపల్లి రాజశేఖర్, సిఆర్‌పి సంపత్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

భూపాలపల్లి, మార్చి 08, (ప్రభాతవార్త)

భూపాలపల్లి లో బాతాల రాజన్న భవన్ లోని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మహిళా నాయకురాలు కుడుమేత సరస్వతి, బొమ్మెర రాజేశ్వరి మాట్లాడుతూ విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమని అన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని



స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు, అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దోపిడీ, పీడనాలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు, పని పరిస్థితుల మెరుగుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని మహిళలు క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం, ఇలా ఏ రంగమైనా ఆకాశమే హద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పెడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. మహిళలందరూ ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు బూడిద లావణ్య, లెంకలపల్లి లక్ష్మి, గన్నారపు మల్లిక, బల్ల సునీత, చింతల రజిత, ఎద్దు పుష్ప, జంబూజి పద్మ. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు పీక కిరణ్, దారకొండ శంకర్, అయితే బాపు, బడతల వెంకటస్వామి, మంథని మల్లేష్, పోలోజి సత్యనారాయణ, అక్కల బాపు యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి యాదియందు స్త్రీ శక్తి గొప్పది

### ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య

చిట్యాల, మార్చి 8 (ప్రభాతవార్త) :



సృష్టి యాది యందు స్త్రీ శక్తి గొప్పదని మండలంలోని నైన్ పాక ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మహిళ లేనిదే సృష్టి లేదని అన్నారు. అమ్మకు ఉన్న గొప్పతనం సృష్టి యాది అందు ఉండబోదని స్పష్టం చేశారు. ప్రతి మహిళను సమాజం గౌరవించి, ఆదరించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలకు చెందిన హసీనా ఉపాధ్యాయురాలిని శాలువాలు పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్, సదానంద ం , విక్రముద్దీన్, రాజేష్, సి ఆర్ పి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గని ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, మార్చి 08, (ప్రభాతవార్త)



భూపాల పల్లి ప్రాంతంలోని రీగిరీ 5 గని ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మైన్ మేనేజర్ జాకీర్ హుస్సైన్ మాట్లాడుతూ మహిళల పాత్ర అన్ని రంగాల్లో ఎంతో కీలకమని, ముఖ్యంగా గనుల విభాగంలో మహిళలు చూపిస్తున్న ప్రతిభ ప్రేరణదాయకమని ప్రశంసించారు. కార్మికుల సంక్షేమానికి కంపెనీ కట్టుబడి ఉన్నదని, మహిళా ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, సౌకర్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. పలువురు అధికారులు, కార్మికులు, మహిళా ఉద్యోగులు పాల్గొని మహిళా శక్తిని గౌరవించారు.

## సాగునీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి

### మాజీ జెడ్పిటి సి గొర్రె సాగర్

చిట్యాల, మార్చి 8 (ప్రభాతవార్త) :



యాసంగిలో రైతులు సాగుచేసిన పంటలకు సాగునీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చలి వాగు ఆయకట్టు సమీపంలోని జూకల్, తిరుమలాపూర్, రంగా పూర్, మేదరమెట్ల గ్రామాల రైతులు సాగు చేసి ఎండిపోతున్న పంట పొలాలను బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సాగర్, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ లు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఆయాంలో రైతాంగానికి నిరంతరం, సాగు, తాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు. యాసంగి పంటలకు సాగునీటినీ అందిస్తామని రైతులకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటిని అందించడంలో వైఫల్యం చెందిందని మండిపడ్డా రు. ఆరుగాలం కష్టపడి రైతులు పంట పొలాలను సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో రైతాంగానికి ఎస్సారెస్పీ డిబిఎం 38,18, చలివాగు ద్వారా సాగునీటిని విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీటి కోసం నవాబుపేట చెక్ డ్యామ్ ను అధికార పార్టీ నాయకులే ధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను అధికార పార్టీ నాయకులే ధ్వంసం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం , అధికారులు స్పందించి ఎండిపోతున్న పంట పొలాలకు సాగునీటి నీ విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏరు కొండ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడారి రవి, మాజీ సర్పంచులు పుట్టపాక మహేందర్, బైరం భద్రయ్య, మాజీ ఎంపీటీసీలు జంబుల తిరుపతి, చంద్రమౌళి, నాయకులు పాండ్రాల వీరస్వామి, రవీందర్, దామెర రాజు, గుర్రం మహేందర్, చాడ ఆనంద్ రెడ్డి, స్వామి దాస్, రమేష్, రాజేందర్, కుమార్, తిరుపతి, సాంబయ్య, నరేష్, భాస్కర్, సంపత్ రావు, రవి, సదయ్య, ఓదెలు, రైతులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## నేటి నుంచి కొడవటంచ బ్రహ్మోత్సవాలు

### ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ

రేగొండ, మార్చి 8 (ప్రభాతవార్త) :



భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయ ఆవరణంలో చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం ఆదివారం ఉదయం స్వామి వారి అభిషేకం, సూర్య వాహన సేవతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం శేష వాహన సేవ పై స్వామివారిని మాడవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. సోమవారం ధ్వజరోహణం , అశ్వవాహన సేవ, ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం స్వామివారిని గజ వాహనంపై ఊరేగిస్తారు. రాత్రి చంద్ర వాహన సేవపై ఊరేగింపు నిర్వహిస్తారు. బుధవారం ఉదయం సింహ వాహన సేవ, రాత్రి గరుడోత్సవాన్ని నిర్వహిస్తారు. గురువారం హనుమంత వాహన సేవ, రాత్రి చిన్న రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని బోనములు, పెద్ద రథోత్సవం పై స్వామివారిని ఊరేగిస్తారు. శనివారం స్వామివారి జాతర యధావిధిగా కొనసాగుతుంది. స్వామివారిని అమ్మవార్లను గజవాహన సేవపై ఊరేగింపు చేస్తారు. ఆదివారం ఉదయం చక్రస్నానం, రాత్రి శ్రీ పుష్పయాగం, నాక బలితో లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. జాతరలో కొత్తగా ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాల కోసం మట్టి రోడ్లను నిర్మించారు. గ్రామంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లు పరిశీలిస్తున్న వారిలో ఆలయ ధర్మకర్తలు మల్లెబోయిన శ్రీధర్, ఇల్లి కళావతి రవి, ఆలయ సిబ్బంది కొమ్మురాజు రవి, గోరంటాల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్ తది తరులు అన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి

టేకుమట్ల మార్చి 8 (ప్రభాత వార్త):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళ పల్లి శివారు కలికోట పల్లెపెద్ద పల్లి జిల్లా ముత్తారం మండలం ఒడేడు గ్రామం మధ్య ఉన్న మానేరు వాగులో తాత్కాలిక మట్టిరోడును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో తాత్కాలిక రోడ్డును పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. రెండు జిల్లాల మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా అటు పెద్దపల్లి జిల్లా, ఇటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి రాగానే వెంటనే స్పందించి. పోలీస్ అధికారులు, పి ఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయించారు. దీంతో రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్ , టేకుమట్ల ఎస్సై సుధాకర్, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

భూపాలపల్లి రూరల్, మార్చి 08, (ప్రభాతవార్త)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్వాడి, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో మహిళలను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి కోటి, కారోబార్ రాజవీరు గ్రామపంచాయతీ సిబ్బంది జిల్లా నాయకులు నరాల కవిత, మండల సరోజన, మండల లత, నంగావత్ శారద తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

**-టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర**

**కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**



మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి8,(ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. అంర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక సుందరయ్యనగర్ తండాలో మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను గుర్తించి పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. భారత మహిళలకు కుటుంబ పరంగా, సంస్కృతి పరంగా ప్రపంచ దేశాలలో అత్యున్నత గౌరవ స్థానం ఉందన్నారు. భారత రాజకీయాలలో కూడా మహిళలు తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రాజకీయ రంగంలోనే కాకుండా క్రీడారంగం తదితర అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్షమంది మహిళలతో మహిళా సాధికారతపై హైద్రాబాద్‌లో సమావేశం నిర్వహించడం సంతోషకరం అన్నారు. ఉన్నత చదువులు చదివిన మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉద్యోగ అవకాశాలు, నూతన కంపెనీలు ప్రారంభించే ఒదుకు ఆర్థిక వసతి సమకూర్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు అల్లి దుర్గేష్, పట్టణ ఎస్టిసెల్ వైస్‌చైర్మన్ బోడ రాముసాయక్, హంకిలి, అచ్చాలి, రాధ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## నేడు అనంతాద్రికి చిన్నజీయర్‌స్వామి రాక

మహబూబాబాద్ టౌన్,మార్చి8,(ప్రభాతవార్త): అనంతాద్రి జగన్నాథ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి నూతన రథం ప్రారంభం, నూతన మూడు అడుగుల ఉత్సవరులను సంప్రోక్షణకై శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి రానున్నట్లు అనంతాద్రి ఆలయ ట్రస్టీ, ప్రధాన అర్చకులు శనివారం తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు వాయిదా

మరిపెడ,మార్చి8,(ప్రభాతవార్త): సిపిఎం మహబూబాబాద్ జిల్లాస్థాయి శిక్షణ తరగతులు అనివార్య కారణాల రిత్య వాయిదా పడినట్లు సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ నిర్వహించాల్సిన పాత్ర జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వివిధ మండలాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తదుపరి తేదిని మరల ప్రకటిస్తామని తెలిపారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి

**-టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**



మరిపెడ,మార్చి8,(ప్రభాతవార్త): పాత్రికేయులు ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ బాధ్యతతో విధిగా ప్రజలకు సేవ చేయాలని టియుడబ్ల్యూజె(ఐజెయు)జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఇటీవల నూతనంగా ఎన్నికైన మరిపెడ ప్రెస్‌క్లబ్ సభ్యులు శ్రీనివాస్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయం అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిలా ఉంటూ ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ జర్నలిజం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. గౌరవ అధ్యక్షులు బోడ నాగేందర్, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాదు శ్రీకుమార్, ఉపాధ్యక్షులు చింత వెంకన్న, తప్పెట్ల సురేష్, ప్రవీణ్, నాగరాజు, మహేందర్, వెంకన్న, ఉపేందర్, రాజు, బోడ శ్రీనివాస్, షనావాజ్, సోమన్న, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, సత్య శ్రీనివాస్, యాకుబ్‌పాషా, అఫ్జల్‌ఖాన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

కురవి,మార్చి8,(ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా పంచాయతీ అదికరి హరిప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కురవి గ్రామపంచాయతీ కార్యాలయంలో తహశీల్దారు సునిల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబుతో కలసి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి సాధిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల హక్కులు, చట్టాలు, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ తదితర అంశాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడి సూపర్‌వైజర్ రమణమ్మ, అంగన్వాడి టీచర్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

మహబూబాబాద్ బ్యూరో,మార్చి8,(ప్రభాతవార్త): పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో జమాండ్లపల్లి శివారు ఆకేరువాగు సమీపంలో పేకాట ఆడుతున్న గుగులోతు రవి సాలార్‌తండా, పత్తి వెంకన్న గుండ్రాతిమడుగు, నంద్యాల ప్రభాకర్ మొగిలిచెరువు, గణపురం శ్రీనివాస్ మహబూబాబాద్, వడ్లకుడి వెంకన్న మహబూబాబాద్, అల్లూరి రామరాజు నారాయణపురం వీరిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.12600నగదు, ఆరు సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాజీ మార్గమే రాజామార్గం

**-జిల్లా జడ్జి రవీంద్రశర్మ**

మహబూబాబాద్ టౌన్,మార్చి8,(ప్రభాతవార్త): రాజీ మార్గమే రాజామార్గం అని మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారుల అర్జిలను పరిశీలించి పలు కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. చిన్న చిన్న సమస్యలతో కోర్టుల చుట్టు తిరుగవద్దని, కక్షి దారులు జాతీయలోక్ అదాలతలను సద్వినియోగం చేసుకొని తమ కేసుల్లో రాజీ కుదుర్చుకొని మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడుపాలని సూచించారు. వివిధ విభాగాల్లో మొత్తం 1183కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.

## కనీస మద్దతు ధర చెల్లించాలి

కురవి,మార్చి8,(ప్రభాతవార్త): కనీస మద్దతు ధర కోసం రైతులు ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం జరిగిన రాష్ట్ర రైతుసంఘం మూడవ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ పాలకవర్గాలు మారినప్పటికీ వారు రైతుల పట్ల అవలంభించే విధానాల్లో ఎలాంటి మార్పు లేకుండా కార్పోరేట్ వ్యవస్థలకు దాసోహమని వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బుడమ వెంకన్న, బొల్లు వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఐదుగురితో కలసి కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, తురక రమేష్, వీరగోని రవి, నర్సింగం గురవయ్య, బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి

**-పెండ్లి ఇంట్లో విషాదం**

**-కేసు నమోదు చేసిన పోలీసులు**



బయ్యారం,మార్చి8,(ప్రభాతవార్త): మండలంలోని మిరియాల పెంట పంచాయతీ పరిధిలోని రోడ్డుపై ఇద్దరు వ్యక్తులు టు వీలర్‌పై ప్రయాణిస్తు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొనడంతో టు వీలర్ నడిపే వ్యక్తి బానోత్ కళ్యాణ్(26) చెట్టుకొమ్మ తగిలి మృతిచెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం సూర్యతండాకు చెందిన బానోత్ కళ్యాణ్ శుక్రవారం గంగారం మండలంలోని తమ బంధువులకు పెండ్లి పత్రికలు పంచేందుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మిరియాల పెంట గ్రామం వద్ద రోడ్డు మలుపు తిరుగుతున్న క్రమంలో టూ వీలర్ వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న ఎండిన చెట్టుకొమ్మును ఢీకొట్టి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని బంధువుల పిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో శవపంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జీవన్ ఆధార్ సొసైటి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

బయ్యారం,మార్చి8,(ప్రభాతవార్త): జీవన్ ఆధార్ సొసైటి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో కేజీబివి విద్యాలయంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇ.నిర్మల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవన్ ఆధార్ సొసైటి డైరెక్టర్ సక్రుబాయి మాట్లాడుతూ 1977లో ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన మార్చి 8న ప్రతి సంవత్సరం అన్ని దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పనిగంటలు తగ్గించాలని, పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా స్త్రీల, ఆడపిల్లలపై జరుగుతున్న హింస, లైంగికదాడుల గురించి, బాల్యవివాహాలు, బాలల హక్కులు, అక్రమ రవాణా విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగరాజు, అనుష, కవిత, వీరకుమారి, శైళ్ల, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# మహిళా దినోత్సవమంటే సమానత్వం కోసం సాగే సమరం



మహబూబాబాద్ టౌన్,మార్చి8,(ప్రభాతవార్త): మహిళా దినోత్సవమంటే కేవలం సంబరం మాత్రమే కాదని సమానత్వం కోసం సాగిన సమరమే ఉమెన్స్‌డేగా గుర్తించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట మున్సిపాలిటి మహిళా కార్మికులను శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పనిప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సాటిమనిషిగా గౌరవం దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మనుస్మృతిలో స్త్రీలకు 67శ్లోకాలు ఉండగా కేవలం ఒక్క శ్లోకం మాత్రమే మహిళా గౌరవాన్ని చూపుతూ మిగిలిన 66శ్లోకాలు మహిళలను నీచంగా చూసే విధంగా ఉన్నాయన్నారు. దేశంలో మతం పేరుతో జరిగే ధర్మాలన్ని స్త్రీలను అణిచివేసే విధంగా ఉన్నాయన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోరే వారు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి సంపదలో మహిళలకు సమన్యాయం దక్కాలని, అసమానతలు లేని సామాజాన్ని స్వాగతించాలని అన్నారు. హేమనాయక్, మహేందర్, సురేష్, రషీద్, సైదమ్మ, యాకమ్మ, సరిత, వెంకటమ్మ, సుగుణ, శ్రీలత, యశోద, కేతమ్మ, కనకమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి

తొర్రూరు,మార్చి 08,ప్రభాతవార్త,

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలపై వాట్సాప్ గ్రూప్‌లలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ కు ఫిర్యాదు చేసినట్లు అసత్యపు ఆరోపణలు చేయడం సరైనది కాదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేయడంలో ఎలాంటి పారదర్శకత లేదని ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరు గాని మండలం పేరు గాని చేర్చకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే పేరుతో పాటు బహిర్గతంగా ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వారి నైతికతకే వదిలి వేస్తున్నామని, లేనియెడల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులను ఊర్లల్లో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మే స్థితిలో లేరని ఇది తెలుసుకోవడం మంచిదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సత్తా ఏమిటో చూపిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులు గాని,ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీళ్లు గానీ అంతా వారి కృషియేనని ప్రతిపక్ష పార్టీలు తమ పేరు కోసం సోషల్ మీడియా



ద్వారా,మేమే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పనిచేసేవారు బయటికి చెప్పుకోరని కేవలం అభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు చేసి చూపిస్తారని,ప్రభుత్వము వచ్చి 14 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ఝాన్సీ రెడ్డిలకు దక్కుతుందన్నా రు. అమెరికాలో వారి సొంత వ్యాపారాలను ఆర్థిక వ్యవస్థను వదిలేసి వారు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో వచ్చారే తప్ప భూములను కబ్జా చేయడానికి రాలేదని,ఇలాంటి తప్పుడు రాతలతో వరిగేది ఏమీ లేదని తెలుసుకోవడం మంచిదని హితవు పలికారు. మహిళల నాయకత్వాన్ని అణిచి వేయాలని చేసే కుట్రలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తొర్రూరు,మార్చి 08,ప్రభాతవార్త



నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యలయంలో శ్రీవాణి ఎడ్యుకేషన్ సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన మహిళలను సత్కరించారు. వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పేర్కొన్నారు. మహిళలపై దాడులు దురదృష్టకరమన్నారు. మహిళలు ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగవాణి,సంస్థ ప్రతినిధులు పినాక పాణి,మణిరాజ్,వాణి,శైలజ,ధరావత్ విమల,చైతన్య,సభిత పాల్గొన్నారు.

# నీటి కుంటలో ఇద్దరు వ్యక్తులు మృతి : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,మార్చి 8, ప్రభాతవార్త

చేపలు పట్టుటకు పోయి ప్రమాధవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దతండాలో శనివారం చోటు చేసుకున్నట్లు స్దానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....పెద్దతండాకు చెందిన బదవత్ శేఖర్ (21) తండ్రి భద్రు ఎస్టీ,భూక్య రాములు (45) తండ్రి చక్ర శుక్రవారం 07.03.2025న మద్యాహ్నం సమయంలో మేచరాజుపల్లి శివారు కుమ్మరికుంటలో చేపలు పట్టుటకు పోచి రాత్రి ఐనప్పటికి తిరిగిరాక పోవడంతో,వెతుకుతున్న క్రమంలో కుమ్మరికుంట దగ్గరికి వెళ్ళి చూడగా వడ్డు వద్ద వారి బట్టలు కన్పించగా కుంటలోకి దిగి వెతుకగా శవాలు కన్పించాయని,ఈత రానందున ప్రమాధవశాత్తు జారిపడిపోయి చనిపోయి ఉంటారని తండ్రి బదావత్ భద్రు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.



# బాదిత కుటుంబానికి నాయకుల పరామర్శ

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త



పట్టణంలోని 15వ వార్డుకు చెందిన కే.శే. చిలువేరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణం అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబీసీ జిల్లా అద్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, పేరం రాంబాబు, నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ, లక్కాసు రమేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గిరిగాని రమేష, గండు గిరి, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమానత్వం సాధనకై ఉద్యమించాలి

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలప జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళా సమానత్వం సాధనకై ఉద్యమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. పనిగంటల తగ్గింపు కోసం సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాది మంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్పూర్తితోనే నేటికి తమపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు బి.లక్ష్మి, గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత, జెట్టి విజయ, లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రమాదవశాత్తు టేకు చెట్లు దగ్ధం

చిన్నగూడూరు,మార్చి8,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి ముత్తమ్మ అనే మహిళా రైతు ఆకేరు వాగు సమీపాన తన ఐదుగుంటల భూమిలో 15ఏళ్ల క్రితం టేకుమొక్కలను నాటింది. గుర్తుతెలియని వ్యక్తులు టేకుచెట్లకు నిప్పు పెట్టడంతో సుమారు 100చెట్లు దగ్ధమైనట్లు ఆమె తెలిపారు. వీటి విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని అదేవిధంగా మోటార్ పైపులు కూడా ఈ మంటల్లో దగ్ధమైనట్లు ఆమె తెలిపారు.

## పుట్టినరోజు వృద్ధాశ్రయంలో అన్నధానం

నెల్లికుదురు,మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన జెల్ల ఉపేందర్,వెన్నెల దంపతుల ప్రథమ పుత్రిక జెల్ల వెన్సిక 5వ పుట్టిన రోజును పురష్కరించుకుని,దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని అమ్మవడి ప్రేమ వృద్దాశ్రమంలో శనివారం అన్నధానంతోపాటు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెల్ల ఉపేందర్ వెన్నెల, అశోక్‌మమ దంపతులతోపాటు జెల్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 8



మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక మహిళా గ్రామసభ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ,ఎస్ హెచ్ జి డ్వాక్రా గ్రూప్ మహిళ గుజ్జునూరు సరిత,గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ యాకమ్మ,ఆశా వర్కర్ శ్రీలత,నీలమ్మ లను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్, ఏఎన్ఎం కవిత, ఐకెపి వివో సులోచన, మాజీ ఎంపిటిసి దీకొండ యాక లక్ష్మి,మంజుల, జయలక్ష్మి, పావని, బిల్ కలెక్టర్ మధు,రాములు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పల్లె దావఖాన భవనానికి విద్యుత్ సరఫరా

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో గల ప్రభుత్వ పల్లె దావఖాన భవనానికి అధికారులు శనివారం విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు. భవనం పూర్తయి నెలలు గడుస్తున్నా విద్యుత్ సరఫరా లేకుండా పోయింది. దీంతో స్థానికులు ఇట్టి విషయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో విద్యుత్ సరఫరాను ఏర్పాటు చేశారు. కాగా విద్యుత్ సరఫరా కొనసాగడంతో స్థానిక గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అద్యక్షులు కల్లెపు రాజశేఖర్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, మండల నర్సింహరాములు, లింగమూర్తి, బానాపురం మల్లయ్య, కీసరి రమేష్, సారంగం, పున్నం నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికి అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళలందరికి అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలియచేశారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని శాఖలలో, గ్రామ, మండల, జిల్లాస్థాయి వరకు విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని ఒక ప్రకటనలో తెలిపారు. సృష్టికి మూలం స్త్రీ అని, పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్నిరంగాల్లో ముందడుగు వేస్తూ విజయాలు సాధిస్తూ ఉన్నతశిఖరాలకు చేరుతున్నారని, వారందరూ స్ఫూర్తిదాయకమన్నారు. ఈనెల 10సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మధ్యాహ్నం 2గంటలకు జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



# మహిళా పోలీసులకు ఘనంగా సన్మానం

జనగామ టౌన్, మార్చి8 ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా పోలీసులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మహిళా పోలీసులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా సీఐ



దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు పోలీసు ఉద్యోగంలో నిమగ్నమై అటు కుటుంబానికి, ఇటు ఉద్యోగంపట్ల బాధ్యతగా విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్నందుకు వారిని అభినందించారు. అనంతరం మహిళా పోలీసులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, భరత్, రాజన్‌బాబు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్న నూతన యూజీసి బిల్లు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :

శనివారం రోజున ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియం లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా కేయూ ప్రొఫెసర్ వై.వెంకయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన యుజిసి నూతన ముసాయిదా బిల్లు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మొత్తం కూడా కాషాయకరిస్తూ పాఠ్యాంశాలను మారుస్తూ చరిత్రని వక్రీకరిస్తు విద్యారంగాన్ని అశాస్త్రీయం వైపు తీసుకెళ్లడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ లీవిది విద్య సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ పి నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల కనీసం శిత్తశుద్ధి కూడా లేదన్నారు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదంటేనే ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఉన్న బాధ్యత ఏంటో అర్థమవుతుందన్నారు. ఈ కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు శిదీలీగి మాజీ సహాయక కార్యదర్శి బండి కోటేశ్వర్ మాట్లాడారు.ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా గుర్రం అజయ్ మర్రి మహేష్, కోశాధికారిగా పవన్ ఉపాధ్యక్షునిగా సుమంత్ సహాయక కార్యదర్శిగా సందీప్ కమిటీ సభ్యులుగా ఉడత గణేష్ శ్రీను అనిల్ రాజేష్ శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

### మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకిద్దాం

### ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

మార్చి 8, ప్రభాతవార్త బాలసముద్రం :

హనుమకొండ సౌత్ మండల కమిటీ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ మేకల రఘుపతి స్మారక భవనం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి కెవిపి జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో నళిగంటి రత్నమాల మరియు



మందసంపత్ ఇరువురు మాట్లాడుతూ తమపై జరుగుతున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకు, పని పరిస్థితుల మెరుగుకై, వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై సుదీర్ఘ పోరాటల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందని, అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు. తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేళ్ళూలుకొని ఉండటంమూలాన మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురౌతూనే ఉన్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ మనువాద భావాజలం మనస్ఫూర్తి అడుగు జాడల్లో మతం పేరుతో కులం పేరుతో మహిళా హక్కులని కాలరాస్తున్నాయి అన్నారు పాలకవర్గాల పరిపాలన లో మహిళలు అన్ని రంగాలో అభివృద్ధి అవుతున్నారని పేపర్ ప్రకటనలో బహిరంగ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములను అన్ని రంగాలో చేస్తున్నామని ప్రకటనల వరకే సరిపోతుంది.ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, ప్రేమ వివాహాలు చేసుకుంటే కుల దృహంకార హత్యలు కుల బహిష్కరణ లు అవమానాలు దాడులు పెరిగి పోతున్న యని మహిళకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు, సిఐటియు మరియు కెవిపిఎస్ జిల్లానాయకులు ఆలకుంట మల్లయ్య, కోడే పాకా సదానందం, మహిళా నాయకులు పగిడే రాని , నేత గాని భారతి, గడమల్ల విజయ సిరిమల్ల సుభద్ర నవ్య , సౌజన్య కూర్కు రజిత రాజమ్మ , 100 మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన వివిధ దేశాల జర్నలిస్టులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాద్ లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన గయానా, శ్రీలంక, నేపాల్, టాంజానియా, సురేనమ్ దేశాలకు చెందిన 28 మంది జర్నలిస్టులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని వారు కోనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసి హెచ్ ఆర్ డి టి శ్రీనివాస్, సతీష్, రవి, వెంకటాపూర్ ఎస్సై సతీష్, ఆర్ఐ విజేందర్ తదితరులు ఉన్నారు.






# గ్రామపంచాయతిలో మహిళా దినోత్సవం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు గ్రామపంచాయతి కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి బి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతి మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపిటిసి సభ్యురాలు, పెసా కార్యదర్శి అయిలబోయిన సమ్మక్క మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. మహిళా ఉద్యోగులతో పాటు సమ్మక్కను కూడా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌సర్క్యూట్‌తో ప్రమాదం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త

విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో ఓ టైలర్‌షాపు దగ్ధమైన సంఘటన మండలంలోని మచ్చర్ల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మచ్చర్లకు చెందిన టైలర్ బూర్క పాపయ్య అదే గ్రామంలో టైలరింగ్ షాప్ నిర్వహిస్తున్నాడు. రోజులాగే షాపు మూసివేసి పాపయ్య పక్కనే ఉన్న తన ఇంటికి వెళ్లిపోయాడు. అర్థరాత్రి సమయంలో విద్యుత్ షాక్‌సర్క్యూట్ సంభవించి చెలరేగిన మంటలకు టైలర్‌షాపులో ఉన్న స్టిచింగ్ చేసిన, చేయాల్సి బట్టలు కాలిపోయాయి. షాపులో ఉన్న ఫర్నీచర్ కూడా దగ్ధమైంది. పొరుగున ఉన్నవారు దీనిని గమనించి పాపయ్యను లేపడంతో వెంటనే మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. ఈ ప్రమాదం వల్ల రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు భాధితుడు తెలిపాడు. ఇదిలా ఉండగా అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పలువురు శనివారం అక్కడికి వెళ్లి పాపయ్యను పరామర్శించారు.



# యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడి ఎన్నిక

తరిగొప్పుల, మార్చి8 ప్రభాతవార్త :

యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సుంకరి రవీందర్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, యాదవ సంఘం సమస్యలు హక్కుల సాధనకై, ఎల్లపుడూ అందుబాటులో ఉంటాన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు చెవుల పరుశరాములు యాదవ్ , నర్మెట్ట మండల అధ్యక్షుడు చెవుల రాజు, యాదవ సంఘం సభ్యులు సుంకరి రాజు, గొలుసుల సారయ్య, సుంకరి అనిల్, రఘుపతి, బూస రజినీకాంత్, రాజు, శ్రీధర్, గుండెబోయిన రాజు, మల్లేశం, కర్రే బాలాజీ, మంద మహేష్ ,సుంకరి సారయ్య ,గాలి నాగరాజు, సుంకరి సమయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో మహిళల పాత్ర కీలకం

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-వివేకానందలో గ్రాడ్యుయేషన్,**

**మహిళా దినోత్సవ వేడుకలు**

**-ముఖ్య అతిధులుగా హాజరైన**

**డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం ఎస్సై అభినవ్**

కాటారం, మార్చి 8, ప్రభాతవార్త

పమాజంలో పురుషినితో పాటు స్త్రీ కూడా సమానంగా గౌరవంగా ఉండాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం కాటారం మడలకేంద్రంలోని గారెపల్లిలో గల వివేకానంద పాఠశాలలో జరిగిన మహిళా దినోత్సవం, గ్రాడ్యుయేషన్‌డేకి ముఖ్య అతిధులుగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి దంపతులు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ దంపతులు, ధన్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిలు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..మహిళలు ఉనత్న శిఖరాలకు ఎదగాలని, సమాజంలో స్త్రీ కూడా పురుషునితో సమానంగా గౌరవంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా విచ్చేసిన మహిళాలందరికీ శాలువాలతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు.



# తునికాకు టెండర్స్ వల్ల అడవికి ముప్పు

**-అడవికి నిప్పుపెట్టి**

**వన్యప్రాణులకు ముప్పు తేవద్దు**

**-అడవిలో నిప్పును ఆర్పేందుకు**

**ప్రత్యేక నిఘా పెట్టాం**

**-బయ్యారం ఎఫ్ఆర్ఓ సువర్చల**

బయ్యారం,మార్చి8,ప్రభాతవార్త:

మండలంలోని తునికాకు సేకరణలో భాగంగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏజెన్సీ గ్రామాల్లో ఫిబ్రవరి, మార్చి నెలలో తునికాకు టెండర్ నిర్వహకులు తమ టెండర్లను చేజిక్కించుకొని ఆయా ప్రాంతాల్లో కొంతమందిని ప్రొత్సహిస్తూ అనైతికంగా అడవిలో నిప్పును రాజేసి విలువైన అటవి సంపదకు ముప్పు కలిగిస్తున్నారని అటవీ సంరక్షణ సామాజిక వేత్తలు పలువురు ఆరోపిస్తున్నారు. అడవిలో నిప్పు పడిందంటే దానిని నిరోదించేందుకు డిఆర్ఓలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు, ఫారెస్ట్ వాచర్లు ఎప్పటికప్పుడు అడవిలో మానటరింగ్ చేస్తూ ప్రమాదాలు నివారిస్తున్నా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సుమారుగా 30నుండి60కిలోమీటర్ల మేర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం ఉండడంతో ఎక్కడ ఏ మూలన అగ్నిప్రమాదం జరిగినా సమాచారం తెలుసుకొని ప్రమాధాలను అరికట్టడం అధికారులకు



తలకుమించిన బారం అవుతుందని వేసవి వచ్చిందంటే అడవిలో చెట్లు, ఆకులు రాలి ఉండడంతో అడవిలో చిన్న నిప్పురవ్వ పడ్డా పెద్దఎత్తున మంటలు చెలరేగి అడవికి ముప్పు కల్గిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలో గ ట్ట వు న ల వ్మ, వినోభనగర్, బాలాజిపేట, కాంచనపల్లి, నగరం బీట్‌పరిధి లో అగ్నిప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది అనుమతి లేకుండా పశువులను మేతకోసం తీసుకెళ్లి అడవికి నిప్పు పెడుతున్నారని దీని వెనుక తునికాకు టెండర్ నిర్వహకుల హస్తం ఉందని వారిచ్చే కొద్దిపాటు కాసులకు కక్కుర్తి పడి అడవికి ముప్పు కల్గిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇట్టి విషయంపై బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సువర్చల వివరణ కోరగా జనవ, ఫిబ్రవరి మాసాల్లో అడవిని రక్షించేందుకు ప్రజలలో స్థానికులలో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ కొందరు ఆకతాయిల వలన అడవి ప్రాంతాలలో నిప్పు పెడుతున్నారని తెలిపారు. అడవిని సంరక్షించుకోవం మనందరి బాధ్యత అని అటవీ సంపద, జంతువులు నాశనమైన మానవాళి మనుగడ ప్రశ్నార్ధకం అవుతుంద న్నారు. మహబూబాబాద్ జిల్లా డిఎఫ్ విశాల్ తునికాకు టెండర్ నిర్వహకుల అటవీ ప్రాంతంలో నిప్పును ప్రొత్సహిస్తే అట్టి వారిని గుర్తించి అడవి హక్కుల పరిరక్షణ చర్యలు చట్టరిత్యా తీసుకోవాలని తెలిపినట్లు, టెండర్ క్యాన్సిల్ చేసి చర్యలు తీసుకొనున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు.



# మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి8,ప్రభాతవార్త:

మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులకంటే మెరుగ్గా రాణిస్తున్నారన్నారు. మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉందని వారు ఏదైనా





సాదించగలరన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని జిల్లా పోలీస్‌శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని గృహహింస, వైవాహిక వివాదాల్లో బాధితులైన మహిళలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళలు పలు రంగాల్లో సాదిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వారికి అన్నివిధాల అండగా ఉంటామని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఘనంగా అంతర్జాతీయ**

**మహిళా దినోత్సవం**

**-డిఎస్పి తిరుపతిరావు**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి8,ప్రభాతవార్త:

మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా



సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అన్నారు. మహిళలు నిరంతరం శ్రమిస్తూ ఒక శక్తిగా ఎదిగాలని సూచించారు. పురుషుల విజయం వెనకాల స్త్రీశక్తి తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. మహిళలు ఎంతోమంది ఉన్నతస్థాయిలో ఉన్నారని కిరణ్‌బేడి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పలువురు మహిళలు ఉన్నతశిఖరాలను అదిరోహిం చాలని సూచించారు. అనంతరం పోలీశాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఎస్సైలు, మహిళా పోలీస్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, కురవి ఎస్సై సతీష్, కేసముద్రం ఎస్సై మురళి, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు

**కేసుల్లో ఇరువర్గాలు రాజీ మార్గాన్ని**

**ఎంచుకుంటే మంచిది..**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవాధికార**

**సంస్థ చైర్మన్ నారాయణ బాబు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వోకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ , ఉపాధ్యక్షులు ఎన్. విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , బెంచ్ మెంబర్లు లతీఫ్ , ఎస్. నాగరాజు, జి. రాజేందర్ , ఎం. సంధ్య , డిప్యూటీ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే. అక్షయ , జి. ప్రియాంక , న్యాయవాదులు ఆనంద రావు , సుధారాణి, కే.కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.



## సిద్దార్థలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని గురుకులం మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఎంతో శక్తివంతులని సమాజంలో ఉన్నటువంటి ప్రాధాన్యతను మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. కేవలం వంటింటికే పరిమితం కాకుండా విద్య, వ్యాపార వంటి ఎన్నో రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు జున్నుతుల కవిత, కుండె రోజ, బొజ్జ స్వప్న, నామాల సృజన, గీత, శైలజ, పద్మ, రమాదేవి, రజిత, స్రవంతి, శిరీష, కవిత, గౌతమి, లావణ్య, రోజ, శ్రావణి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మొసలి మృతదేహం పూడ్చివేత

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



మృతిచెందిన మొసలి మృతదేహాన్ని చెన్నారావుపేట గ్రామ సమీపంలో సంబంధిత అధికారులు పూడ్చివేశారు. గ్రామ సమీపంలోని పాకాల వట్టెవాగు వద్ద ఇటీవలే మొసలి చనిపోయిన విషయం తెలిసిందే. ఇట్టి మృతదేహం వాగు సమీపంలో నుండి నీటిలో మరికొంత దూరం చేరుకుంది. దీంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న ఎఫ్ఎస్వో సోమ, ఆధ్వర్యంలో సిబ్బంది వాగు సమీపంలోకి చేరుకున్నారు. మొసలి మృతదేహం ఉన్న ప్రాంతాన్ని గుర్తించి జెసిబి సహాయంతో భూమిలో పూడ్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మొసల్లు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వీరి వెంట ఫారెస్టు సిబ్బంది రాజ్‌కుమార్, ప్రకాష్, రాజు, తదితరులు ఉన్నారు.

## పాఖాలయేటికి శ్రీరాంసాగర్ కాలువనీటిని విడుదల చేయండి

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:

వేసవి కాలం ప్రారంభం కాకముందే రాంపురం గ్రామసమీపంలో ప్రవహిస్తున్న పాఖాలయేటిలో నీరులేక అడుగంటి పోవడం, దీంతో ఒకవైపు రైతులు సాగునీటికై ఆందోళన, పశువులు తాగునీరు లేక అలమటిస్తున్నాయని ప్రభుత్వం, జిల్లా అధికారులు చొరవచూపి శ్రీరాంసాగర్ కాలువనీటిని పాఖాల యేటికి విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో స్థానిక పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద దర్నాకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాఖాలయేటి పరివాహక ప్రాంతంలో 300ఎకరాలకు పైగా యాసంగి పంటను సాగుచేసుకుంటున్నారని తెలిపారు. వానాకాలంలో కురిసి వర్షాలకు యాసంగిలో నీటి ఎద్దడి ఉండదనే నమ్మకంతో రైతులు ఆశపడి సాగు చేసుకోవడంతో ఎండకాలం ప్రారంభం కాకుండా నీరు అడుగంటి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వరిపంట ఎదిగిన సమయంలో పంటకు నీరు అందకపోతే ఎండిపోయే ప్రమాదం ఉందని, పెట్టిన పెట్టుబడి కాస్తా నీటిలో పోసినట్లే అవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీటితో పాటు పశువులకు తాగునీరు దొరకకా పాడిపశువులు అల్లాడుతున్నాయని రైతుల కష్టాలను, పశువుల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సీనియర్ నాయకులు పోతుల నరసింహారావు, ధరావత్ వీరన్న, మాజీ సర్పంచ్ గుగులోత్ శంకర్, సింగు రమేష్, సురేష్, సిపిమర్తి వెంకన్న, జితేందర్‌రెడ్డి, రమేష్, తదితరులున్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**-దుగ్గొండి విద్యార్థి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక**

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థిని బట్టు నాగశ్రీ 2024 నవంబర్‌లో నిర్వహించిన నేషనల్ మేన్స్ కమెంటో స్కాలర్షిప్‌కు ఎంపికైనందను విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రతి నిరుపేద విద్యార్థిని ఇలాంటి పరీక్షలు రాస్తే జ్ఞానాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జుమ్మిలాల్, రజిని, సంధ్యారాణి, మహ్మద్, నగేష్, అరుణ, కిరన్‌కుమార్, విజయలక్ష్మి, సుశీల, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్దిక రాజకీయ సమానత్వం కోసం పోరాడుదాం

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:



సామాజికంగా, ఆర్థిక, రాజకీయంగా అన్నిరంగాల్లో మహిళలు ఎదిగినాడే మహిళలకు మనమిచ్చే గౌరవం దక్కుతుందని హక్కుల సాధనకోసం సమిష్టిగా పోరాటాలు సాగించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ) జిల్లా నాయకురాలు ఊకే పద్మక్క కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మద్దివంచ గ్రామంలో మహజలా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు మహిళలపై హింస, దాఢులు, అత్యాచారాలు తగ్గడం లేదని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ముందు మద్యం, మత్తుపదార్థాలను అరికట్టకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టడం సాధ్యమవుతాయని అన్నారు. ఇంట్లో, పనిప్రదేశాలలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. పిఓడబ్ల్యూ మండల నాయకురాలు మారుతి సైతమ్మ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకురాలు పిచ్చమ్మ, అమృతమ్మ, సరోజన, మాజివార్డు మెంబర్ చిర్ర సమత, తదితరులున్నారు.

## వివక్షతలేని నవసమాజ స్థాపనకు ఉద్యమించాలి

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:

స్వేచ్చా సమానత్వం, వివక్షతన లేని నవసమాజ స్థాపనకై సమిష్టిగా ఉద్యమించాలని ఐద్వ జిల్లా అద్యక్షురాలు కందునూరి కవిత, అలవాల సత్యవతి అన్నారు. అంతర్జాతీయ మహిలా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మంగపతిరావుభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఎందరో మహిళ అమరుల త్యాగాల ఫలితమే నేడు మహిళలు స్వేచ్చా, స్వతంత్రాన్ని అనుభవిస్తున్నారన్నారు. మద్యం, డ్రగ్స్‌తో మహిళలపై దాఢులు, అత్యాచారాలు పెరిగిపోతు రక్షణ లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. నాటి పోరాటయోదురాళ్ళను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఐక్య పోరాటాలకు సిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం మేకల లీలమ్మను శ్యాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లెల నాగమణి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు తాళ్ళపల్లి రమా, కందునూరి సుజాత, ఈశ్వరమ్మ, నీలా, బుజ్జి, నాగమణి, లక్ష్మి, హైమా, పద్మ, కమల, దుర్గా, ఉషా, శ్రీలక్ష్మి, వెంకటమ్మ, తదితరులున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:



గార్ల పట్టణ అర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని మండల కేంద్రంలోని వర్తక సంఘ భవన్‌లో ఆర్యవైశ్య మహిళలు ఆద్వర్యంలో కేక్‌ను కట్‌ను కట్‌చేసి అంతర్జాతీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. మహిళలు అన్నిరంగాల్లో పురోగతిని సాధించినాడే మహిళా సాధికారత లభిస్తుందన్నారు. మహిళలకు ఎక్కడా గౌరవం దక్కుతుందో అక్కడ దేవతలు ప్రత్యక్షమై కొలువుంటారని మహిళలు సూచించారు. ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని, పురుషులతో సమానంగా సమానత్వం లభించాలని, స్త్రీలేనిదే మనుగడ లేదని, మహిళలు సామాజిక, రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య మహిళు, తదితరులున్నారు.

## మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో శనివారం పద్మాక్షి హాస్టల్లోనిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి కుమార్తె డాక్టర్ నాయిని గోదారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యా వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం హాస్టల్ డైరెక్టర్ డా. రాజ్ కుమార్, ఇసి మెంబర్ చిర్ర రాజు డా.గజ్జెల మల్లేష్ డా. సురాసి కృష్ణ డా.తీగల ప్రేమ్ చందర్ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్, కుమార్ మహ్మద్ పాషా, సౌరం రాహుల్ వర్ధన్, నితిన్ లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు విద్యార్థులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్నిరంగాల్లో సమానత్వం కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని "లింగ సమానత్వంఅభివృద్ధి" అనే అంశంపై జరిగిన విస్తృత ఉపన్యాసంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్.వి. శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సాధికారత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలని, తద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావడం ద్వారా కుటుంబం సమాజం బలోపేతం అవుతుందని తెలియజేశారు. అనంతరం పారా ఓలిపిక్స్‌లో పతకం సాధించిన రీసెర్చ్ స్కాలర్ డి. రమాదేవిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్. ఎమ్. లింగయ్య, డా. సిఎచ్ శ్రీను, డా.బి.శ్రీను, డా.మోహన్ పరిశోధక విద్యార్థులు విభాగం పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిపోలో ఉత్సాహభరితంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### లేబర్ ఆఫీసర్ రాజకుమారి రాథోడ్

*మార్చి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం హన్మకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమం కు విశిష్ట అతిథి గా హనుమకొండ లేబర్ ఆఫీసర్ రాజకుమారి రాథోడ్, ముఖ్య అతిధి గా వరంగల్ రీజినల్ మేనేజర్



డి. విజయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు కు నిర్వహించిన ఆటలు, మరియు పాటల పోటీ లలో అందరూ ఉత్సాహం గా పాల్గొన్నారు. విజేత లైన వారికీ రీజినల్ మేనేజర్ ద్వారా ప్రసంసా పత్రాలు మరియు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి విజయం సాధించాలని, అలాగే మహిళలు తమ భద్రత, ఆరోగ్యం విషయం లో శ్రద్ధ పాటించాలని కోరారు. రీజినల్ మేనేజర్ డి విజయ భాను మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దేశంలో అత్యున్నత స్థాయిలో మహిళలు రాణించాలని అన్నారు ముఖ్యంగా ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం అమలులో మహిళా కండక్టర్లు ముందున్నారని మరింత స్ఫూర్తితో పనిచేసి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని వృత్తిపరంగా ఏవైనా సమస్యలు డిపో మేనేజర్ కి తెలియజేయాలని, లేనిపక్షంలో తనను ఎల్లవేళలా సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) నాజియా బేగం, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) చంద్రశేఖర్, ఎస్టిఐ రాజేశ్వరి, పరకాల డిపో అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ఈ. రాజశ్రీ, తొర్రూర్ డిపో ఎస్టిఐ రజితారెడ్డి, సూపర్వైజర్లు పబ్బాల వెంకటేశ్వర్లు, సజ్జన్ నాయక్ మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండ పోలీస్ స్టేషన్లో అత్యంత వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు

*మార్చి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీస్ స్టేషన్ నందు ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హనుమకొండ ఇన్స్పెక్టర్ వై. సతీష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అందుకు అనుగుణంగా ప్రతి మహిళ ఎదగాలని, దేశ అభివృద్ధికి మహిళా శక్తి ఎంతో అవసరమని అన్నారు. అనంతరం మహిళా కానిస్టేబుల్ లను, మహిళ అధికారులను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎస్సైలు, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు, స్టేషన్ రైటర్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా 51 డివిజన్ మహిళలకు ఘన సన్మానం

*మార్చి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా 51 డివిజన్ నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ నాగరాజు గారి నేతృత్వంలో, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి ని, 51 డివిజన్ మహిళా నాయకులను, మరియు గోదా రెడ్డి గార్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈనెల 23న వాగ్దేవి కాలేజీలో జరిగే జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళాజిల్లా నాయకురాలు బేతి సబితా రెడ్డి, డివిజన్ నాయకురాలు శ్రీమతి అరుణ ,శ్యామల, రాణి, నర్మదా, రాధిక, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సరస్వతి, శాలిని, తదితరులు పాల్గొన్నారు.



### హసన్ పర్తి లో

## ఘనంగా మహిళదినోత్స వేడుకలు

*హసన్ పర్తి, మార్చి 08,ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి లో మహిళా



దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల మహిళా అధ్యక్షురాలు జోరుక పూల 66 డివిజన్ మహిళా అధ్యక్షరాలు పల్లెపు అనుష, మండల ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు బంక సరళ పాల్గొని కేక్ కట్ చేసి, అరటిపండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా బంక సరళ మాట్లాడుతూ, ప్రతి రంగంలో మహిళలు ఉన్నతి సాధించ్చినప్పుడే మహిళలకు గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్,ఆరెళ్ళి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, కాంగ్రెస్ నాయకులు కోడెల మురళి, తాళ్ల మధు, ముస్కు సదానందం, సారం చరణ్, వల్లాల గంగాధర్,మేకల మైకల్, ఆనంద్ పవిత్ర, తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో స్త్రీలు ముందుండాలి

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మార్చి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ వన్ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను హాజరై మహిళా సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా, హనుమకొండ పాలకుర్తి రూట్లో రెగ్యులర్గా ప్రయాణించే మహిళా ప్రయాణికురాళ్లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా, డిపోలో మహిళా సిబ్బందికి గౌరవప్రదమైన గుర్తింపును అందిస్తూ, ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు బహుమతులు ప్రదానం చేశారు. సందర్భాన్ని పురస్కరించుకొని రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ, మహిళలు ఈరోజు ప్రతి రంగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. వారి కృషి, పట్టుదల అభినందనీయమైనది అని అన్నారు ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు సమతూగిస్తూ మహిళలు అద్భుతమైన జీవన విధానం సాగిస్తున్నారు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం (మెకానికల్) మాధవరావు, ఇన్చార్జ్ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) శ్రీనివాసులు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సంతోష్ కుమార్ మరియు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## సెంటిమెరీస్ స్కూల్ లో మహిళదినోత్స వేడుకలు

*హసన్ పర్తి, మార్చి 8,ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల కేంద్రంలోని సెంటిమెరీస్ హై స్కూల్ లో శుక్రవారం మహిళదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెలిగేటి కల్పనా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి



మహిళా సోదరి తన సొంత ఆలోచనలతు ముందడుగు వేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమోతుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి బాలిక తన హక్కులను, బాధ్యతలను తెలుసుకొని పోరాడాలని సూచించ్చారు. ఇప్పటికి మహిళలు చాలా రంగాలలో వెనుకబడి ఉండడం బాధాకరమణి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాలికలకు వివిధ రంగాలలో రాణించిన వీర వనితల ఫోటోలను చూపుతూ వారి గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినిలు విజయరాణి, సంధ్యరాని, రజని, అనురాదా, రాధికా, లావణ్య, శరణ్య, సంధ్య, ప్రియాంక, వీధిత, సునీత, ప్రత్యుష తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సిబ్బందిని సత్కరించిన సిఐ సత్యనారాయణ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

ఈ సృష్టికి మూలం అయినా మహిళా ను గౌరవించుకునే మార్చ్ 8



(అంతర్జాతీయ మహిళా దినోత్సవం ) సందర్భంగా మహిళా సిబ్బంది ని సత్కరించిన సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు. మరియు ప్రపంచానికే స్త్రీపట్ల గౌరవం నేర్పిన భారత్ లో నేడు స్త్రీ ల పై అకృత్యాలు, హింస పెరుగుతుండడం ఆందోళన కల్పించే విషయం,సమాజం లో మహిళలు ఇంకా అత్యున్నత శిఖరాలకి చేరి అసమానతలు లేని సమాజం గా మార్పు రావాలని కోరుకున్నారు.

## డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ ను సీజ్ చేసిన అధికారులు

### రెండు సంవత్సరాల నుండి పన్నులు చెల్లించని యాజమాన్యం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ ను బల్దియా అధికారులు శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ హన్మకొండ సుబేదారి ప్రాంతం లోగల డాల్ఫిన్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం గత రెండు సంవత్సరాలుగా బల్దియా కు చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ. 2 లక్షల 56 వేలు బకాయి ఉందని పన్నును చెల్లించాలని కోరుతూ పలుమార్లు నోటీసులు జారీ చేశామని అయినా స్పందించ లేదని అనంతరం రెడ్ నోటీసు కూడా అందజేయడం జరిగిందని అయినను స్పందించకపోవడం వల్ల కమిషనర్ ఆదేశం మేరకు సీజ్ చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో యూసఫోద్దీన్, ఆర్ ఐ దేవరాజు తదితరులు పాల్గొన్నారు



# మహిళా శక్తితో సాధికారతవైపు

# అతివలే అధిపతులుగా రాణిస్తున్న ఓరుగల్లు మహిళలు

**ఉపాధి రంగాలలో సుస్థిరత కోసం మహిళా ముందడుగు**

**సంఘమే సంకటికమై ఆత్మకైర్యాన్నిచ్చింది.**

**వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో రాణిస్తున్న మహిళలు**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 8 ప్రభాతవార్త:*

నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అని రంగాలలో దూసుకుపోతున్నారు. ఉద్యోగాలు చేయడం గొప్పగా భావిస్తున్న సమయంలో మహిళా సంఘాల సభ్యులే వారే యజమానులుగా మారి, పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ... పురుషులకు దీటుగా అన్ని రంగాలలో రాణిస్తూనే మహిళ లోకానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళా శక్తి పథకాలతో ప్రభుత్వ ప్రోత్సాహంతో మరింత మెరుగైన ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. కుటీర పరిశ్రమల నుంచి వ్యవసాయ పాడి ఆధునిక, సాంకేతిక ఉపాధి వైపు మల్లుతున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం పొదుపు చేసుకోవడం రుణాలు తీసుకోవడంతోనే సరి పెట్టుకోకుండా తన కాళ్ళపై తాను నిలబడేందుకు ఉపాధి బాటలు వేసుకునే అందుకు ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ద్వారా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి అవకాశాలను కల్పిస్తుంది. వరంగల్ జిల్లాలో డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని అన్ని మండలాలలోని గ్రామాల్లో గ్రామ, మండల, సమైక్యల ద్వారా పథకాలను వినియోగించుకోవడంలో ఇక్కడ మహిళలు ముందంజలో ఉన్నారు. ఎస్ హెచ్ జి బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు రుణాల అందించడంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 100 పూర్తి చేశారు. బ్యాంకు, స్త్రీ నిధి, వివో మండల సమైక్యల సామాజిక పెట్టుబడి నిధుల సహకారంతో న్యూ ఎంటర్ప్రైజెస్ వ్యాపారాలతో పాటు ఫామ్, నాన్ ఫామ్, రంగాలలో వ్యాపార వాణిజ్య పారిశ్రామికవేత్తలుగా ఇది మహిళా సాధికారతను స్వార్ధకతం చేసుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ఈజిపి, మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకొని సుస్థిరత్వాన్ని సాధించారు. వరంగల్ జిల్లాలో ఆదర్శ మండలాలను కలిపి ఏర్పడిన ఓరుగల్లు మహా సమైక్య ద్వారా సిఆర్పిల వ్యవస్థను ప్రారంభించి వారికి తగిన శిక్షణ నైపుణ్యాలను కల్పించి ఓరుగల్లు మహిళల పని ప్రగతిని దేశ నలుమూలల చాటి చెప్పే విధంగా ఇక్కడి మహిళా సి ఆర్ పి లు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేయించి వాటి బలోపేతానికి తగిన శిక్షణలు ఇవ్వడమే కాకుండా అక్కడి అధికార యంత్రాంగానికి తెలంగాణ గ్రామీణ అభివృద్ధి ప్రగతిని వివరించుటలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లో తమ సత్తాను చాటుకుంటున్నారు. మహిళా శక్తి పథకం లో మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఫిష్ అవుట్ ల నిర్వహణ, మైక్రో ఎంటర్ప్రైజెస్ బ్యాక్ యాడ్ పౌల్ట్రీ మదర్ యూనిట్ (నాటు కోళ్ల పెంపకం) డైరీ, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను జిల్లా వ్యాప్తంగా మహిళలే స్వయంగా ఏర్పాటు చేసుకొని తామే అధిపతులుగా రాణిస్తున్నారు. అంతేకాకుండా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లుగా, ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ కోసం స్టిచ్చింగ్ సెంటర్లను నెలకొల్పి నిర్దేశించిన గడువులోపే పనులను సకాలంలో పూర్తి చేసిన ఘనతను పొందారు. 1)కొంగ రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్: రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఖిసెర్ప్ఖి సంస్థ మహిళా స్వాలంబన, సాధికారత సాధించడమే కాకుండా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్న విభిన్న పథకాలను ప్రజలకు అందించుటలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇలా పేదరికం నిర్మూలించి, మహిళా సాధికారత సాధించడమే ధ్యేయంగా పనిచేస్తున్న ఖిసెర్ప్ఖి సంస్థ లక్ష్యాలను చేరుకొని స్వయం ఉపాధి రంగాలలో సుస్థిరత సాధించుటకు కృషి చేస్తున్నారు వరంగల్ జిల్లా



మహిళలు.

కొంగ రజిత ఎంటర్ప్రైనర్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ (బోటిక్) షాప్ ఇల్లంద: 2009 మణికంఠ మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరాను. అప్పుడు మా కుటుంబం చాలా పేదరికంలో ఉన్నాము. భర్త ఒకరు పని చేస్తేనే కుటుంబ పోషణ జరిగేది. ఏదైనా అవసరానికి అప్పు కోసం వెళితే, మా పరిస్థితిని చూసి అప్పు ఇచ్చేవారు కాదు. సంఘంలో చేరిన తర్వాత చిన్న అప్పుతో చిరు వ్యాపారం మొదట టైలర్ షాపును ఏర్పాటు చేసుకొని, చిన్నగా బ్లౌజ్ అమ్ముకుంటూ కుటుంబ పోషణలో భర్తకు సహకరించాను. ఇంకా ఏదైనా పని చేయాలని ఆసక్తితో మా అమ్మ వాళ్ళ ఇంటికి వద్ద ఎంబ్రాయిడరీ వర్క్స్ నేర్చుకున్నాను. కానీ నా వద్ద మిషన్స్ కొనుక్కోవడానికి డబ్బులు లేని సమయంలో సంఘ సభ్యుల సహకారంతో వివోలో అప్పు దరఖాస్తు పెట్టుకున్నాను. వివో వద్ద సెర్ప్ సీసీ కొమురయ్య రుణ పెట్టుబడి ప్రణాళికలను రూపొందించి, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వివో అప్పుతోపాటు, శిలీ నిబిశి స్కీం ద్వారా 10 లక్షలు బ్యాంకు రుణం ఇప్పించారు. ఆ అప్పు పై 35 శాతం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ కూడా లభించింది. దీంతో మా పిల్లలు ఇద్దరినీ సాఫ్ట్వేర్ చదివించి ఉన్నంత విద్యావంతులుగా చేశామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నెలకి 40 నుండి 60 వేల వరకు సంపాదిస్తూ మరో ముగ్గురి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. 2022 సం,,లో నా ప్రతిభను గుర్తించిన అధికారులు బెస్ట్ ఎంటర్ప్రైనర్ గా శీనిళిశి సీఈఓ సందీప్ సుల్తాన్య, మనపల్లి అధినేతల గార్ల చేతుల మీదుగా హైటెక్ సిటీ హైదరాబాద్ లో గిదిని। స్త్రీ శక్తి రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నాను. 2003 లో సెర్ప్ డైరెక్టర్లు, బ్యాంక్ రాష్ట్రస్థాయి అధికారులకు నిర్వహించిన సదస్సులో, ఇటీవల వరంగల్ గవర్నర్ సదస్సులో కూడా పాల్గొని మాట్లాడడం జరిగింది. నాడు గడప దాటని నేను సంఘ అందించిన సహకారం, ఝ్ఱ సిబ్బంది ప్రోత్సాహంతోనే స్వాలంబన సాధించానని



సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చెన్నారావుపేట నెక్కొండ మండలాల మహిళ చిన్న సన్నకారు రైతుల చే అక్షయ ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్షయ ఎఫ్పిఓ ఆధ్వర్యంలో వ్యవసాయ చిన్న సన్నకారు రైతులకు పనిముట్లను కిరాయికి అందించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 23 లక్షల రూపాయలతో పనిముట్లను కొని రైతులకు అందుబాటు ధరలో కిరాయికి ఇవ్వడం జరిగింది. అక్షయ ద్వారా రైతు ఉపకరణాలను బయట ఉన్న కిరాయి ధరల కన్నా తక్కువ ధరలకు రైతులు పొంది లబ్ధి పొందడం జరిగింది. ఈ రైతు ఉపకరణాల అద్దె కేంద్రము రాష్ట్రస్థాయిలో ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతుంది. ఇప్పటివరకు 30 లక్షల 55 వేల టర్నోవర్ సాధించడం జరిగింది. ఖర్చులు డ్రైవర్ వేతనము డీజిల్ మెయింటెనెన్స్ పోను 19 లక్షల వరకు నికర లాభాలతో ప్రస్తుతం నడుస్తుంది. అద్దె కేంద్రం గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత గారు, రైతుల అవసరార్థం పనులు వేగవంతం చేసుకోవడానికి ఆధునికరణలో రకరకాల పనిముట్లను వినియోగించుకోవడం దాని ద్వారా లాభాలు పొందాలి అనే ఆలోచనను ఈ అద్దె ఉపకరణ కేంద్రాల ద్వారా రైతులకు తెలియజేయడం మా ముఖ్య ఉద్దేశమని, మధ్య కేంద్రం ద్వారా ముఖ్య ఉద్దేశం నెరవేరిందని, రాబోయే రోజులలో డ్రోన్ లాంటి పరికరాలను ఈ అర్ధ కేంద్రానికి తెప్పియడం జరుగుతుందని తెలియజేశారు, మండల ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక పనిముట్లను అందుబాటులో ఉంచడం ద్వారా బయటి ధరల కన్నా తక్కువ రేటుకు వీటిని వినియోగించుకోవడం జరిగిందని, ఈ ఒక్క అద్దె కేంద్రం ద్వారా మండలంలో ఉన్న ట్రాక్టర్ యజమానులు కూడా కొంత కిరాయి ధరలను తగ్గించినారని ఇది మేము సాధించిన నిజమైన విజయమని ఏపిఎం తెలిపారు.

అనుమండ్ల శ్రీదేవి చాక్ పీస్ ల తయారీ కేంద్రం ఇల్లంద ఈ వ్యాపారంతో ఆర్థికంగా నిలదొక్కుకొని నాతో పాటు మరో నలుగురి నిరుద్యోగులకు ఉపాధి మార్గాన్ని చూపుతున్నాను. ఇది నాకు చాలా గర్వంగా ఉంది. నేను మహిళా సంఘం లో రుణాలు తీసుకొని దశలవారీగా వ్యాపారాన్ని ప్రారంభించి



ప్రస్తుతం డస్ట్ లెస్ చాక్ పీస్ ల కంపెనీతోపాటు డిటర్జెంట్ పౌడర్ సర్ఫ్ తయారీ కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్నాను. సెర్ప్ ఉద్యోగుల సలహాలు సూచనల మేరకు పీఎం ఎఫ్ఎంఈ ద్వారా 10 లక్షల రుణం 35 శాతం సబ్సిడీ రుణాన్ని కూడా సద్వినియోగం చేసుకున్నాను. ఈ వ్యాపారంతో అన్ని ఖర్చులు పోను సుమారు నెలకు 30 నుంచి 40 వేల వరకు మిగులు



ఆదాయం వస్తుందని చాలా సంతృప్తిగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జక్కుల స్వప్న రాణి రుద్రమదేవి ఎంపీ ఎస్ జై శ్రీ గ్రామ సంఘం సభ్యురాలుగా కూలికి పనులకు వెళ్ళేది. సెర్ప్ ఉద్యోగుల సలహాలు సూచనలతో గ్రామైక్య సంఘం అందించిన ఆర్థిక సహకారం తోఐదు సంవత్సరాల నుండి ఈ వ్యాపారాలు చేసుకుంటూ సంఘం ద్వారా 4 లక్షలు బ్యాంకు బ్యాంకు లింకేజీ రుణం, వివో అప్పు తీసుకొని బేకరీ, డైరీ పార్లర్ నిర్వహించడం జరుగుతుంది. ఈ వ్యాపారం నుండి ప్రస్తుతము 60 వేల రూపాయల ఆదాయం పొందుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా




సంతోషం తో చెప్పారు

దొంతర పోయిన స్వాతి నర్సంపేట ఫిష్ ఫుడ్ బిజినెస్: తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా ఫిష్ ఫుడ్ వ్యాపారాన్ని ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రారంభించిన ఈ వ్యాపారానికి వెహికల్ కొనుగోలుకు 10 లక్షల రుణం అవుతుంది కానీ, 4 లక్షలు మాత్రమే చెల్లించాము 60 శాతం సబ్సిడీగా 6 లక్షల రూపాయలను మత్స్య పారిశ్రామిక సంస్థ నుండి ప్రభుత్వం ఫిష్ అవుట్ లెట్ వాహనాన్ని అందించడం జరిగింది. దీంతో నర్సంపేట పట్టణంలో చాపలతో ఫుట్ ప్రాసెస్ చేసి రుచి నాణ్యత గల ఆహారాన్ని అందించడం జరుగుతుందని దొంతరపోయిన స్వాతి తెలిపారు. ఈ వ్యాపారం ఫ్లవర్ సాటిగా ఉందని ఇతరుల మీద ఆధారపడి జీవించకుండా సొంత వ్యాపారంతో జీవనం గడపడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.